తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# తిరుపతి జిల్లా ఆర్థిక వృద్ధి... మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష

**: జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు**



సమావేశంలో మాట్లాడుతున్న జెసి గోవిందరావు

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ఆర్థిక వృద్ధి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తిరుపతి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అవకాశాలు, పారిశ్రామిక ప్రాధాన్యత రంగాలపై డిఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఆధునిక తయారీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై సమీక్షి ంచారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ అసెంబ్లీ యూనిట్లు, అనుబంధ పరిశ్రమలు, నూతన పెట్టుబడుల ఆకర్షణకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా భూముల లభ్యత, విద్యుత్, నీటి సరఫరా, రహదారులు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే తిరుపతి జిల్లాలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలకు అనుకూల వాతావరణం కల్పించి, దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ నరసింహులు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్ర శేఖర్, ఏడీ సర్వే అరున్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ చంద్రశేఖర్ రావు, ఏపీ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాసన్, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, జిల్లా ఐ టీ మేనేజర్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


























## ద్రౌపది గుడి వద్ద ...
# రైల్వే సబ్‌వే నిర్మాణం

**-గేట్‌పుత్తూరుకు రాకపోకలకు తొలగిన ఇబ్బంది**
**-డిఆర్‌ఎంను ఒప్పించిన మాజీ మంత్రి రోజా**



రైల్వే అధికారులతో కలిసి పర్యటిస్తున్న రోజా

పుత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : ఎట్టకేలకు పట్టణంలోని ద్రౌపది దేవి గుడి వద్దే రైల్వే సబ్ వే నిర్మించేందుకు రైల్వే శాఖాధికారులను వైసిపికి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా పట్టుబట్టి ఒప్పించారు. గేట్‌పుత్తూరు ప్రజల సౌకర్యార్థం ద్రౌపది గుడి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఆమె గత నాలుగేళ్లుగా విశ్వ ప్రయత్నం చేస్తూనే వున్నారు. ఆ మేరకు బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ తిరుపతి ఎంపి గురుమూర్తి ద్వారా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రాతపూర్వకంగా నాలుగైదు సార్లు రోజా విజ్ఞప్తి చేశారు. ఢిల్లీకి వెళ్లి రైల్వే మంత్రిని స్వయంగా కలిశారు. ఈ నేపథ్యంలో ద్రౌపది గుడి వద్ద కాకుండా వేరే చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించే విధంగా డిజైన్ మార్పు జరుగుతోందనే సమాచారం తెలియడంతో మరోసారి ఎంపి గురుమూర్తి ద్వారా రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. దాంతో ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకునేందుకు బుధవారం దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ రైల్వే మేనేజర్ శైలేంద్ర సింగ్ తన సిబ్బందితో పుత్తూరు రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా రోజా రైల్వే అధికార బృందాన్ని కలిసి ద్రౌపది గుడి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి అవసరాన్ని వివరించారు. తొలుత రైల్వే శాఖాధికారులు శాంతి థియేటర్ వద్ద, రైల్వే స్టేషన్ ఆవరణలోనూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలనుకుంటున్నామని రోజాకు తెలిపారు. ఆ మేరకు మాజీ మంత్రికి ఆ రెండు స్థలాలు చూపిస్తూ బ్రిడ్జి కట్టే విధానాన్ని తెలిపారు. దాంతో ఆమె ఒకింత అసహనానికి గురయ్యారు. గత 40 ఏళ్లుగా ద్రౌపది దేవి గుడి వద్ద నుంచి గేట్‌పుత్తూరుకు రాకపోకలు సాగించేందుకు వేలాది మంది ప్రజలు రైల్వే పట్టాలు దాటుతూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. చాలా సార్లు పట్టాలు దాటే సమయంలో మృత్యువాత పడిన సందర్భాలున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తాము గత నాలుగేళ్లుగా ఇక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులు చుట్టూ తిరుగుతుంటే... రైల్వే అధికారులు ప్రజలకు అవసరమైన చోట కాకుండా అవసరం లేని చోట వంతెనలు కట్టాలని వాదించడం సమంజసం కాదని స్పష్టం చేశారు. శాంతి థియేటర్ వద్ద కడితే కాంట్రాక్టర్‌కు లాభం కలుగుతుంది తప్ప ప్రజలకు కాదని డిఆర్‌ఎంకు తెగేసి చెప్పారు. ద్రౌపది దేవి గుడి వద్ద కాకుండా వేరే ఎక్కడ కట్టినా ప్రజలకు ఆ బ్రిడ్జిలు ఉపయోగపడకపోగా, యధాప్రకారంగా ప్రజలు గేట్‌పుత్తూరుకు మళ్లీ రైలు పట్టలు దాటి వెళుతూ రాకపోకలు సాగిస్తారని తెలిపారు. ఒకవేళ రైల్వే అధికారులు అడ్డంగా గోడలు కట్టినా వాటిని దూకి వెళతారని గట్టిగా చెప్పారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ద్రౌపది దేవి గుడి వద్దే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని మొండి పట్టు పట్టారు. అయితే ఫుట్ ఓవర్ బ్రిడ్జి కట్టేందుకు స్థలం సరి పోదని, ఒక వేళ ఇరుకుగా కట్టినా ద్విచక్ర వాహనాలు, ఆటోలు వెళ్లడానికి కుదరదని డిఆర్‌ఎంకు రోజాకు నచ్చచెప్పారు. 8 అడుగుల వెడల్పుతో సబ్‌వే కడితే పాదచారులతో పాటు వాహనాలు వెళ్లే అవకాశం వుంటుంద న్నారు. ముఖ్యంగా రూ. 2.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు దక్షిణ రైల్వే జిఎం స్థాయి అధికారి అనుమతి ఇవ్వొచ్చునని, అంతకు మించి అంచనా పెరిగితే ఢిల్లీలోని రైల్వే శాఖ కేంద్ర కార్యాల యానికి ప్రతిపాదన పంపించాల్సి వుంటుందన్నారు. ఆ విధంగా చేస్తే కనీసం మూడేళ్ల సమయం పడుతుందని, దాని కంటే రూ. 2.50 కోట్ల రూపాయల లోపు అంచనా వ్యయంతో పూర్తి చేయగలిగే సబ్‌వేను నిర్మించడమే సులువని వివరించారు. సబ్ వేను కేవలం ఏడెనిమిది నెలల్లో పూర్తి చేయవచ్చని తెలిపారు. ఆ ప్రతిపాదనకు రోజాతో పాటు మునిసిపల్ మాజీ వైస్‌ఛైర్మన్‌లు డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ వి.ఎం.మాహీన్ తదితరులు సమాధాన పడడంతో ద్రౌపది దేవి గుడి వద్ద గేట్‌పుత్తూరుకు వెళ్లేందుకు సబ్ వే నిర్మాణానికి రైల్వే శాఖాధికారులు అంగీకరించారు. ఒక నెల రోజుల్లోనే టెండర్లు పిలుస్తామని డిఆర్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎ.హరి, ఏకాంబరం, జయచంద్ర, దిలీప్, మురళి తదితరులు పాల్గొన్నారు.
















# ఉదయం పరిచారు...సాయంత్రం మడిచేసారు!

**ఎండల తట్టుకునేందుకు తివాచి-స్పష్టత లేని అధికారులు,పాలకులు**



తేరువీధిలో పరచిన తివాచి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల భద్రతకు దేవస్థానం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం తేరువీధిలో సిమెంటు రోడ్డుపై తివాచిని పరిచారు. శ్రీకాళహస్తీశ్వరాలయ దర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ సూచనలతో ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలుజారి చేసారు. ఈ నేపథ్యంలో చెన్నై, విజయవాడ, తిరుపతిల నుంచి బస్సుల్లో వచ్చే భక్తులు వేలాది మంది తేరువీధి నుంచి ఒకటవ గేటు గుండా ఆలయంలోనిక అలాగే సెంట్రల్ టిక్కెట్ బుకింగ్‌కౌంటర్ వద్దకు వస్తారు. వారికి ఎంతోఅనుకూలంగా ఉందని జనం అభినందించారు. టెంకాయ తివాచిని తిరువూరునుంచి సుమారు 450మీటర్లు తెప్పించారు. తివాచి పరచి దానికి నీళ్ళు కూడా పట్టారు. ఇది ఎంతో అనుకూలంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఉదయం పరచారు.

**సాయంత్రం మడిచారు:**

శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల తీరు నిర్ణయాలు అపహాస్యంగా మారుతున్నాయి. మరి పాలకులు, అధికారుల అవగాహన లోపమో? లేక తెలియని తనమో కానీ తొందర పాటు నిర్ణయాలు జనాల్లో నవ్వుల పాల్జేస్తున్నాయి. భక్తులు తేరువీదిలో ఎండలకు కాళ్ళు కాలుతూ, బొబ్బలెక్కుతున్న తరుణంలో తివాచి పరచి భక్తుల మన్ననలందుకున్న దేవస్థానం సాయంత్రానికి తివాచిని మడచి అభాసుపాలయ్యారు. ఏదైనా కార్యక్రమాలు చేపట్టే ముందు సమగ్రంగా చర్చించాలి. అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. అయితే ఇటీవల దేవస్థానం తొందరపాటు నిర్ణయాలతో నవ్వులపాలౌతున్నారు. ఉదయం తేరువీధిలో తివాచిలు పరచి మన్ననలందుకున్న దేవస్థానం సాయంత్రానికి మడచి విమర్శలు మూటగట్టుకున్నారు. దీనిని ఒకటవ గేటు నుంచి రెండవ గేటు వరకు పరచాలని నిర్ణయించటం వారి తొందరపాటు నిర్ణయాలకు నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదైనా ముందే పరిశీలనలు చేస్తే బాగుండేది కదా? ఇదే పరిస్థితి రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి కూడా చోటు చేసుకుంది.






## గ్రామీణ ప్రాంతాల్లో... ఇక నుండి ప్రతి బుధవారం
# స్వచ్ఛపథం రోజుగా నిర్వహణ

**డిపిఓ సుశీల దేవి.**

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు మరియు రోడ్ల పక్కన ఉన్న చెత్త కుప్పలను, వ్యర్థాలను తొలగించి అన్ని రహదారులను రోడ్లను పరిశుభ్రంగా, ఆకర్షనీయంగా తీర్చిదిద్దే లక్ష ్యంతో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఐ.ఏ.ఎస్ ఆదేశాల మేరకు ఇక నుండి ప్రతి బుధవారం"స్వచ్ఛ పథం రోజు"గా నిర్వహించబడుతుందని డి.పి.ఓ సుశీల దేవి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లాలోని 755 పంచాయతీల్లోని 930 కిలోమీటర్ల రోడ్లను 2990 మంది పారిశుధ్య కార్మికులు మరియు హరిత రాయబారులు శుభ్రపరచి 1124 టన్నుల చెత్త కుప్పలను మరియు వ్యర్థాలను తొలగించారు. ఇదే విధంగా ప్రతి బుధవారం జిల్లాలోని అన్ని పంచాయతీలో రహదారులను రోడ్లను ఒక ప్రణాళికబద్ధంగా శుభ్రపరిచే విధంగా జిల్లాలోని అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలని అందరు డివిజన్ డెవలప్మెంట్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అధికవృద్ధి అధికారులు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షి ంచాలని సూచించారు.

## వడదెబ్బకు చిన్నారి మృతి



కేవీబీ పురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: భానుడి భగ భగ తాళలేక ముక్కు పచ్చలారని చైత్ర అనే ఏడు నెలల చిన్నారి మృత్యువాత పడింది. ఈ ఘటన తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం పెరిందేశం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా... మండలంలోని పెరిందేశం గ్రామానికి చెందిన తలారి తిరుమల పుష్పరాణిలకు మొదట కుమారుడు, రెండో సంతానంగా కుమార్తె చైత్ర ఏడు నెలలు ఉన్నారు. అయితే చైత్ర మంగళవారం కొంత అస్వస్థతకు గురైంది. దీంతో ఒకసారి విరేచనాలు అయ్యాయి. తల్లిదండ్రులు కాళహస్తిలోని ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం అందించారు. తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో చిన్నారి మళ్లీ తీవ్ర అస్వస్తతకు గురైంది. 108 సాయంతో కేవీబీ పురం పీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే ఆ చిన్నారి ఎండ తీవ్రత తాళలేక మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రమాణ స్వీకారం



చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం గుంటూరులోని కేంద్ర పార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తారన్నారు.

## పాస్ పుస్తకాల విధానాన్ని పరిశీలించిన కలెక్టర్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయంలో బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాల విధానాన్ని ఇక్కడ అమలు చేస్తున్న విధానాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తొట్టంబేడు మండలంలోని రీసర్వే కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న తీరున పరిశీలించుటకు వచ్చిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్‌గోవిందరావులు ఆకస్మికంగా ఆర్‌డిఓ కార్యాలయంలో పరిశీలనలు జరిపారు. ఈ సందర్భంగా ఇక్కడ పట్టాదారుపాస్‌పుస్తకాల ఇకెవైసి విధానంపై కంప్యూటర్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డిని పలు వివరాలు అడిగి పలు సూచనలు చేసారు.

## హుబ్లీ - తిరుపతి ప్యాసింజర్ ట్రైన్‌పై మంటలు

**ఇంజన్ మూడో బాక్స్‌పై శవం**





రైల్వేకోడూరు రూరల్ , ఏప్రిల్ 29 ప్రభాతవార్త: హుబ్లీ- తిరుపతి ప్యాసింజర్ ట్రైన్‌పై రైల్వేకోడూరు మండలం అనంతరాజుంపేట స్టేషన్ దాటుకుంటానే మంటలు వచ్చినట్లు ప్రయాణికులు తెలుపుతున్నారు. గుర్తించిన ఇంజన్ డ్రైవర్ ట్రైన్ స్లో చేశాడు. కానీ మబ్బులు ఏమీ కనిపించలేదు. రైల్వేకోడూరు స్టేషన్‌కి వచ్చిన తర్వాత ఆపి చూస్తే ఇంజన్ నుండి మూడో బాక్స్ పైన మనిషి శవం కనిపించింది. ఈ విషయమై ఇంజన్ డ్రైవర్ ఎప్పుడు జరిగిందో మాకు తెలియదని తెలిపారు. రైల్వే కోడూరు రైల్వే స్టేషన్లో సుమారు రైలు గంట పైనే ఆపివేశారు.




## జర్నలిస్ట్ కుటుంబానికి హోంమంత్రి ఫోన్‌లో పరామర్శ

వి.కోట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

వి.కోటలో హత్యకు గురైన జర్నలిస్ట్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్‌లో పరామర్శించారు. జగన్ భార్యను ఓదార్చారు. సిఎం చంద్రబాబునాయుడు సైతం ఈ విషయంగా చర్చించారని నిందితులపై కఠిన చర్యలు తప్పక తీసుకుంటామని ఇది ప్రభుత్వం తరపున ఇస్తున్న హామీ అని అని హోంమంత్రి పేర్కొన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తన భర్త చనిపోయాడని తన ఇద్దరు పిల్లలు చదువుతున్నారని తమను ఆదుకోవాలని జగన్ భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. తప్పక ఆదుకుంటామని హోంమంత్రి భరోసా ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి సైతం ఫోన్‌లో జగన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే సతీమణి రేణుకారెడ్డి జగన్ భౌతికకాయంకు ఘన నివాళులు అర్పించారు. కాగా బుధవారం జగన్ అంత్యక్రియలను కుటుంబీకుల అశ్రునయనాల మధ్య నిర్వహించారు. పలువురు నాయకులు, వివిధ ప్రాంతాలనుంచి జర్నలిస్టులు వచ్చి జగన్‌కు నివాళులు అర్పించారు.

## గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

– యూనిట్ ఇన్‌చార్జ్ గిరిధర్



శాంతిపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని కర్లగట్ట యూనిట్ ఇన్‌చార్జ్ గిరిధర్ పేర్కొన్నారు. బుధవారం ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్, గ్రామస్తులతో కలిసి ఆయన పంచాయతీ గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు తప్పక ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూస్తామన్నారు. ప్రజలు కూడా చెత్తను పంచాయతీ సిబ్బందికి అప్పగించాలన్నారు. అనంతరం ఉపాధి పనులు పరిశీలించారు. కార్యక్రమంలో కార్పోరేషన్ డైరెక్టర్ రు ద్రప్ప, నేతలు చంద్రశేఖర్, మురుగేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ జి ఎన్ నాయుడు మృతి

**పుల్లంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



పుల్లపేట మండలం టీ కమ్మపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ జి ఎన్ నాయుడు 84 హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పారిశ్రామికవేత్త అయిన జీన్ నాయుడు రీజెన్సీ సిరామిక్స్ లిమిటెడ్ గ్రూప్స్‌ను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. రాజంపేటలో నలంద విద్యాసంస్థలను స్థాపించారు. ఈయన మూర్చగుండం విశ్వేశ్వరయ్య అవార్డు అందుకున్నారు. డాక్టర్ జి ఎన్ నాయుడు మృతితో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీ కమ్మపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## సమాజ సేవలో పాలుపంచుకోవాలి

:: మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి



**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

సమాజ సేవలో పౌరులు పాలుపంచుకోవాలని రైల్వే కోడూరు ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజరెడ్డి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని టోల్గేట్ వద్ద ఉన్న ధ్వజ రెడ్డి బస్ షెల్టర్ లో చలివేంద్రంను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం సంతోషించ తగ్గ విషయమని, పాదచారులు ఎండకు అలసి వచ్చిన సందర్భంలో ఆహారం కన్నా మంచినీటి సేవ ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముజీబ్, కోడూరు మస్తాన్, కౌ రెడ్డి సిద్దయ్య, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షఫీ, సెట్టిగుంట షఫీ, మాజీ సర్పంచులు దార్ల చంద్రశేఖర్, ఆనాల చెంగల్రెడ్డి, ఆర్ వి రమణ, కొత్తపల్లి మాజీ సర్పంచ్ శైలజ, నాయిని హరికృష్ణ రెడ్డి, జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర, పుష్పలత,గౌతమ్ రెడ్డి, భూంపల్లి నాగరాజా తో పాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలను పేదలకు చేర్చాలి

ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సంబంధిత అధికా రులు ప్రజల వద్దకు చేర్చాలని రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి అన్నారు. బుధవారం రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల కోసం పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని రాష్ట్రంలో సంక్షేమాలకు, పెట్టుబడులకు పుట్టినిల్లుగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తున్నారని కేకే చౌదరి అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచాలని సంబంధిత అధికారులు సత్వరమే అభివృద్ధి ప్రణాళికలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రామిరెడ్డి ద్వాజా రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో త్రాగునీటికి, మౌలిక వసతులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను సిద్ధం చేశామని ముఖ్యంగా గత ప్రభుత్వంలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని 21 పంచాయతీలలో అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, జిల్లా కో ఆప్షన్ మెంబర్ అన్వర్ భాష, ఎంపీడీవో రెడ్డి, శ్రీకాంత్, చంద్రబాబు, ఎంపీటీసీలు ఆర్డబ్ల్యూఎస్ రమేష్, హౌసింగ్ అధికారి మురళి, ఈవో సంగరాజు శివ శంకర్ రాజు, వెలుగు ఏపీఎం వసుంధర, రామాంజనేయులు, సెట్టిగుంట షఫీ, అగ్రికల్చర్ ఆఫీసర్ సందీప్, హార్టికల్చర్ ఆఫీసర్ భాస్కర్, విద్యుత్ అధికారులు, వైద్య అధికారులు తోపాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో జనవాణి జనసేన భరోసా



పెనగలూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండలంలోనేడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు పెనగలూరు మండలం సీనియర్ నాయకుడు యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఆధ్వర్యంలో పెనగలూరు యంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ విప్ /రైల్వే కోడూరు నియోజవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, సీనియర్ జనసేన నాయకులు అధ్యక్షతన ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనవాణి/జనసేన భరోసా కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రారంభమైన ఈకార్యక్రమంలో మండల అధికారులు అందరూ పాల్గొన్నారు. జనసేన నాయకులు ముందుగా వచ్చిన అన్ని అర్జీలను ఒక క్రమపద్ధతితో పంపగా వచ్చిన ప్రతిసమస్యకు అక్కడికక్కడే పరిష్కారం దిశగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధికారులను ఆదేశించారు... ఈ కార్యక్రమంలో కోడూరు సీనియర్ నాయకులు పగడాల చంద్ర శేఖర్ కారుమంచి సంయుక్త చిట్వేల్ సీనియర్ నాయకుడు మదాసు నరసింహ మద్దూరి మన్మథ పవన్ రాజు పెనగలూరు సీనియర్ నాయకులు గొబ్బూరు హరి, కొడిదల సాయికుమార్, సచిన్, తొండపునేటి రాజేష్, వి ఎన్ పురం రమేష్,ఏనుగులు శివ, కేత నరసింహ, తులసీరామ్ ,సుధీర్, ప్రదీప్, వంశి ,సాయి మొలకల, మధు, చలపతి, నరసింహ, హరి పల్లాల నారాయణ రాజా,రవి,రమణ,నాగరాజు, గుండ్లూరు శివ, పెంచలయ్య తదితర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు , ప్రజా ప్రతినిధులకు, జనసైనికులు కూటమి నాయకులకు పెనగలూరు జనసేన నాయకులు మరియు యర్రంశెట్టి హరిబాబు రాయల్ పాల్గొన్నారు.

## టిటిడి జెఈఓ కుమారుడు, కోడ లిని ఆశీర్వదించిన ఆర్టీసీ వైస్ చైర్మన్

కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) జేఈవో డాక్టర్ అర్జ శరత్ కుమారుడి వివాహ మహోత్సవం తిరుమలలో జరిగింది. ఈ వివాహానికి ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా ప్రస్తుతం టిటిడి జె ఇఒగా ఉన్న శరత్ గతంలో కుప్పం స్పెషలాఫీసర్ గా పనిచేసిన విషయం విధితమే. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సతేంద్ర శేఖర్, మాజీ సింగల్ విండో చైర్మన్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టి.పుత్తూరులో జలధార-జలహారతి ప్రారంభం



**తవణంపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని టి.పుత్తూరు గ్రామ పంచాయతీలో జలధార-జలహారతి కార్యక్రమంను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలువ పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్వామా పిడి రవికుమార్ వేతనదారులతో మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయడంతో పాటు మస్టర్ల తనిఖీ నిర్వహించారు. అలాగే వేతనదారులు సెల్ఫ్‌ఎన్యుమరేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆయన సూచించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు కాలువలు, చెరువుల్లో పూడికతీత పనులను తక్షణమే ప్రారంభించాలని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి ఉపాధి కల్పించాలని, జలధార-జలహారతి కార్యక్రమంను వంద రోజుల్లో పూర్తి చేయడానికి కార్యప్రణాళిక సిద్దం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి సుబ్రమణ్యం, ఎంపిడిఒ హరిప్రసాద్‌రెడ్డి, ఎపిఒ ఎన్ బాల, ఇసి రమ్య తదితరులు పాల్గొన్నారు

## బధిర పిల్లలకు నోట్ పుస్తకాలు..పెన్నులు పంపిణీ



కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

కుప్పం సమీపంలోని విక్టరీ బధిర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం తెదేపా నేతలు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదినంను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. అలాగే కుప్పం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పళ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అన్న క్యాంటీన్‌లో మూడు పూటల ఉచిత ఆహారం అందించారు. కార్యక్రమాల్లో కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఎంఎంసి చైర్మన్ జిఎం రాజు, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ టిడిపిఅధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, నేతలు జయరాంనాయుడు, మునెప్ప,ఎల్లప్ప, సతీష్,శ్యాంసుందర్,దేవా, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌లో పేదలకు ఉచితంగా ఆహారం

కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



కుప ్పం పట్టణంలోని అన్నక్యాంటీన్‌లో బుధవారం తెదేపా నేతలు పేదలకు ఉచితంగా మూడు పూటల ఆహారాన్ని అందించారు. ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో రెస్కోచైర్మన్ ప్రతాప్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్,మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్ పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సైతం అన్నదానం జరిపారు.

## ఘనంగా ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల జన్మదిన వేడుకలు



కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదిన వేడుకలను కుప్పంలో తెదేపా నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో డాక్టర్ కంచర్ల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమాల్లో కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఎఎంసి చైర్మన్ జిఎం రాజు, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ టిడిపిఅధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, నేతలు జయరాంనాయుడు, సతీష్,శ్యాంసుందర్,దేవా, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతో పికెఎం ఉడా అధ్వర్యంలో లేఔట్లు

– పికెఎం ఉడాచైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు



గుడుపల్లె, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

రైతుల సహకారంతోనే పికెఎం ఉడా అధ్వర్యంలో లేఔట్లను అభివృద్ధి చేయనున్నట్లు పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గుండ్లసాగరం గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గుత్తార్లపల్లి సమీపంలో సుమారు 30 ఎకరాల్లో రైతుల సహకారంతో లేఔట్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతుల అంగీకారంతోనే భూములు సేకరించడం జరుగుతోందన్నారు. ఇందులో ఎలాంటి సందేహాలకు తావు లేదన్నారు.పికెఎం ఉడా నిబంధనల మేరకు లేఔట్లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రైతులకు కూడా ఎలాంటి నష్టం కలగకుండా తాము చర్యలు చేపడుతున్నామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కుప్పంను ఆదర్శ నియోజకవర్గంగా మలచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కుప్పం ప్రాంత రైతుల కోసం సిఎం చంద్రబాబు కృష్ణాజలాలను 3700కోట్ల వ్యయంతో తీసుకువచ్చి చరిత్ర సృష్టించారన్నారు. కుప్పంలో 7204కోట్లతో ఏడు భారీ పరిశ్రమలు సైతం ఏర్పాటవుతున్నాయన్నారు. వి.కోటలో జర్నలిస్ట్ జగన్‌ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈఘటనపై సిఎం చంద్రబాబునాయుడు జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కు తగు ఆదేశాలు ఇచ్చారన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## మల్లానూరులో పేదలకు అన్నదానం

కుప్పం, ఏ ప్రిల్ 29 ప్రభాతవార్త



మండలంలోని మల్లానూరులో ప్రభుత్వవిప్, కడ పిఎసిచైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా తెదేపా నేతలు పేదలకు అన్నదానం జరిపారు. స్థానిక అన్న క్యాంటీన్‌లో ఉచితం గా పేదలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రిపూట భోజనం ను అందించారు. అ ంతకుముందు కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, నేతలు విభూషణ్, అన్నాదొరై, రాజ్‌కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజ్‌ను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నేతలు ఘనంగా సత్కరించారు. చైర్మన్‌గా బాధ్య తలు చేపట్టి ఏడాది పూర్తికా వడంతో ఆయనను సత్కరిం చారు. అంతకుముందు ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదినంను పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమాల్లో పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, కౌని ్సలర్లు జిమ్‌దాము, గణపతి, వేలు, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, నేతలు దయాకర్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## గంగజాతరకు సర్వ సిద్ధం



***పలమనేరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:***

పలమనేరులో ప్రతిఏటా అత్యంత వైభవంగా జరిగే గంగజాతరకు సర్వం సిద్ధమైంది. మూడు రోజుల పాటు జరిగే గంగజాతర ఈ ప్రాంత ప్రజలకు కన్నుల పండుగే. ఇందులో భాగంగా 15 రోజుల ముందుగా ఈ నెల 30న గురువారం గంగచాటు వైభవంగా నిర్వహిస్తున్నారు. మే నెల 14, అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 15న గంగజాతర, 16న జలది ఉత్సవంతో జాతర ముగుస్తుంది. ఎక్కడా లేని విధంగా పలమనేరులో గంగజాతరకు 15 రోజుల ముందు చాటు వేయడం ఆనవాయితీగా వస్తోంది. దాదాపు 115 ఏళ్ళుగా పలమనేరులో గంగజాతర నిర్వహిస్తున్నారు. ఈ నెల 30న రాత్రి 10 గంటలకు గంగమ్మగుడి నుండి కలశాల ఊరేగింపు బయలు దేరుతుంది. మేళతాళాలు, బ్యాండు వాయిద్యాలు, నయాండీ డ్యాన్సులు, పిల్లనగ్రోవులు, చెక్క భజనలు, కేరళ డ్రమ్ములతో ఊరేగింపు సాగుతుంది. గంగమ్మగుడి నుండి బజారువీధి, మదనపల్లె రోడ్డు మీదుగా గుండుబావి వరకు కలశాలు ఊరేగిస్తారు. కలశాలను గుండుబావి నీటితో శుద్ధి చేసి పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు తిరిగి గంగమ్మగుడి చేరుకుంటుంది. తీసు వచ్చిన కలశాలను అమ్మవారి గుడిలో భద్రపరచి పూజలు చేస్తారు. అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణ నలుమూలలా తిరిగి గంగజాతర నిర్వహిస్తున్నట్లు చాటింపు వేస్తారు. చాటింపు రోజు పట్టణంలో వున్న వారు జాతర రోజున తప్పని సరిగా అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకోవాలన్నది ఆచారంగా వస్తోంది.

## బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరం

రామకుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

సమాజంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని విజలాపురం ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు పూజిత, సాయిశ్రీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బల్ల, లక్ష్మిపురం, వీర్నాపురం గ్రామాల్లో బాల్యవివాహాలు జరిగి గర్భిణుల అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి ఎండల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు అందించారు. సాధారణ జబ్బులు పరీక్షించి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ బాలు, ప్రమీల, రాధా, శ్రావణి, సంధ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

**బైరెడ్డిపల్లి ,ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి సచివాలయంలో బుధవారం స్వచ్ఛపథం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మరియు గ్రీన్ అంబాసిడర్లు కలిసి మొక్కలు నాటారు. అనంతరం రహదారికి ఇరువైపులా ఉన్న పూడికను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి ఆనందబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని గ్రామాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నరసింహులు , స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సురేష్ బాబు, ప్రభాకర్ రెడ్డి, బాలచంద్ర, సచివాలయ సిబ్బంది మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## వైభవంగా గొల్ల గంగమ్మ పొంగుపాలు



పాలసముద్రం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండలం లోని ఆముదాల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మూర్తమ్మ అనే గొల్ల గంగమ్మ వార్షిక కొలుపు మహోత్సవ కార్యక్రమం గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించారు. బుధవారం పొంగుపాలు తోడటంతో కొలుపు మహోత్సవం అంతిమ దశకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులందరూ విచ్చేసి కొలుపు మహోత్సవాన్ని తిలకించి సాయంకాలం మహిళలు పొంగళ్ళు పెట్టారు. ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరు శివ, ప్రధాన కార్యదర్శి శాంబశివన్, పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బాలాజీ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్

బాధ్యతలు స్వీకరించడం నవ శకానికి నాంది

– జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి

**చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేయడం నవ శకానికి నాంది అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి అన్నారు. జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్‌ను జిల్లా షణ్ముగంరెడ్డి బుధవారం కేంద్ర పార్టీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ యువనేతగా, దూర దృష్టి వున్ననాయకుడిగానారా లోకేష్ పార్టీకి నూతన శక్తిని, ఉత్తేజంను తీసుకువస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బోధన అంటే ఆలోచనకు దారి

– ఎఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె ఆగస్టీన్

**చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



వైద్య విద్యలో బోధన కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా విద్యార్థుల్లో ఆలోచనా విధానంను పెంపొందించడమే ముఖ్యమని ఏఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టీన్ పేర్కొన్నారు. మురకంబట్టులోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఐఎంఎస్ ఆర్) మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టీన్ మాట్లాడుతూ ఎందుకు బోధించాలి! ఎందుకు నేర్చుకోవాలి! అన్న విషయాలను లోతుగా అర్థం చేసుకున్నపుడే నిజమైన అభ్యాసం సాధ్యమవుతుందన్నారు. అనుభవపూర్వక బోధన, సమర్థవంతమైన పద్దతులు విద్యార్థులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే జ్ఞానంను అందిస్తాయన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు వైద్య విద్యను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. అధ్యాపకుల మధ్య పరస్పర సహకారం అత్యంత ముఖ్యమని, అనుభవాలు, ఉత్తమ పద్దతుల పరస్పర మార్పిడి ద్వారా సమగ్రంగా, సమర్థవంతంగా వుండే అభ్యాస వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్, డాక్టర్ లోకేష్‌లతో పాటు ఏఐఎంఎస్‌ఆర్, ది అపోలో యూనివర్సిటీ అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు అందుబాటులో తాగునీరు, ప్రథమచికిత్స కిట్లు

**గుడిపాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు వారు పని చేసే ప్రాంతంలో కచ్చితంగా నీటి సదుపాయం, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబా టులో వుంచాలని ఎంపిపి గొల్లహ రిప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఆయన ఉపాధి ఎపిఓ పుష్పలత, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా వున్న నేపథ్యంలో కూలీలకు పనులు చేసే ప్రాంతంలో మంచినీరు అందుబాటులో వుండేలా ఒక బిందె లేదా కుండలో నీరు వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో వుండేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తనిఖీ చేసిన సమయంలో కూలీలకు మౌళిక సదుపాయాలు లేదని తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎపిఓ పుష్పలత, జెఇ వందన, టెక్నికల్ అసిస్టెంట్ మునిరత్నం, ఎఫ్‌టి చంద్రప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రెండు క్లిష్ట కేసులను విజయవంతంగా చికిత్స చేసిన

## మణిపాల్ ఆస్పత్రి వైద్యులు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:




క్లిష్ట పరిస్థితుల్లోను సరైన వైద్యం, నిపుణుల సమన్వయం ఉంటే మంచి ఫలితాలు సాధ్యమని బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రి వార్తూర్ రోడ్డు వైద్యులు నిరూపించారు. చిత్తూరుకు చెందిన ఇద్దరు మహిళలపై నిర్వహించిన వైద్యం ఇందుకు నిదర్శనం. చిత్తూరుకు చెందిన 72 ఏళ్ళ మహిళకు సంవత్సరాలుగా మోకాళ్ళ నొప్పి ఉండడంతో రెండు కాళ్ళకు ఒకేసారి మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. గతంలో కిడ్నీ దానం చేసిన కారణంగా ఒకే కిడ్నీ పని చేస్తుండడంతో సాధారణ నొప్పి నివారణ మందులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో డాక్టర్ దినేష్ మన్ని నేతృత్వంలోని బృందం కిడ్నీకి హాని కలగకుండా ప్రత్యేక నొప్పి నియంత్రణ విధానాన్ని అమలు చేసింది. శస్త్ర చికిత్స విజయవంతమై, వారం రోజుల్లోనే రోగి స్వయంగా నడవగలిగారు. ఒకే కిడ్నీ ఉన్న రోగిలో నొప్పి నియంత్రణ సవాలే అయినప్పటికీ సరైన ప్రణాళికతో మంచి ఫలితాలు సాధ్యమవుతాయని డాక్టర్ దినేష్ మన్ని తెలిపారు. మరో కేసులో చిత్తూరుకు చెందిన 39 ఏళ్ల మహిళ శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులతో ఆస్పత్రిలో చేరింది. ఆమెకు ఏఆర్‌డీఎస్‌గా నిర్ధారణ అయింది. వెంటనే వెంటిలేటర్ సహాయంతో చికిత్స ప్రారంభించారు. పరిస్థితి విషమించడంతో ప్రోన్ వెంటిలేషన్ విధానాన్ని అమలు చేయగా, క్రమంగా ఆరోగ్యం మెరుగుపడింది. ప్రస్తుతం ఆమె కోలుకుంటోంది. డా. సందీప్ గొట్టెగోరే బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్రిటికల్ కేర్‌లో సమయానికి తీసుకునే నిర్ణయాలు, బృంద సమన్వయం కీలకం అన్నారు. ఒకటి ప్రణాళికాబద్ధమైన చికిత్స కాగా మరొకటి అత్యవసర పరిస్థితి. అయినప్పటికీ ఈ రెండు కేసులు వ్యక్తిగత వైద్యం, సమన్వయంతో కూడిన చికిత్స ద్వారా విజయవంతమైన ఫలితాలు సాధ్యమని వైద్యులు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## మహిళా భద్రతపై అవగాహన

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



టీనేజ్ సమస్యలు, సైబర్ నేరాలు,శక్తి యాప్, టోల్ ఫ్రీ నెంబర్లపై విద్యార్థులకు మహిళ శక్తిటీమ్ పోలీసులు అవగాహన కల్పించారు. మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శక్తి టీమ్ మహిళా పోలీసులు ఎమరాల్డ్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ సిఐ థమీమ్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు పలు ముఖ్యమైన అంశాలపై వివరించారు. బాలల రక్షణలో చట్టపరమైన అంశాలను తెలియజేశారు. చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని ఎలా పెంపొందించుకోవాలో, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండే విధంగా ఎలా ఉండాలో సూచించారు.

## భూముల రీ సర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం కావాలి

– రీ సర్వే గ్రామసభలో తహసీల్దార్ శివప్రసాద్

సత్యవేడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:




భూముల రీ సర్వే ప్రక్రియలో రైతులు భాగస్వామ్యం తప్పని సరి అని సత్యవేడు తహసీల్దార్ శివప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం వెంకట రాజుల కండ్రిగ గ్రామంలో భూముల రీ సర్వేపై రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ భవిష్యత్‌లో రైతులకు భూ వివాదాల తలెత్తకుండా రికార్డులను పారదర్శకంగా అప్‌డేట్ చేసే సువర్ణ అవకాశమే రీ సర్వే అన్నారు. రైతుల కూడా వారి వద్దనున్న భూ రికార్డులను సమర్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులు ఆమోదంతోనే సర్వే ప్రక్రియను సర్వే బృందం ముగిస్తుందన్నారు. ఒక వేళ భూమి కొలత తగ్గినప్పుడు పక్క భూమి యజమానితో వివాదం ఉన్నప్పుడు రికార్డులను సరిచేసి కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయిన వాటిలో తప్పిదాలు ఉన్న సరి చేసే అధికారం తనకు ఉందన్నారు. ఈ అవకాశాన్ని కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో భూ సర్వే డీటీ త్యాగరాజు, ఆర్ఐ నరేంద్ర, వీఆర్వో జగదీష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అవిలాల ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతి రూరల్, ఏప్రిల్ 29ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అవిలాల పంచాయతీలో చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. ఆలయ పునఃనిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు మంగళ వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా రూ.58 లక్షల నిధులు మంజూరు చేయించడంలో తన వంతు పాత్ర పోషించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటను మరువకుండా ఆలయ పునర్నిర్మాణానికి సహకరించినందుకు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేనెల 1 నుండి 31 వరకు జనన గణన నిర్వహణ

–త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు

–ఇంచార్జి కమిషనర్ శారదాదేవి

తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్త:



మే నెల1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు ఇంటింటి వద్ద జనన గణన ను నిర్వహించనున్నామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. గంగ జాతర నిర్వహణ ఏర్పాట్లు, వేసవిలో త్రాగునీటి లభ్యత, జనన గణన తదితర అంశాలపై ఇంచార్జి కమిషనర్ మీడియా సమావేశం నిర్వహించారు. గంగ జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ నుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధం మెరుగ్గా చేపట్టెందుకు మూడు షిఫ్టులలో సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 గంటలు భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు పొంగళ్లు పెట్టుకునేందుకు కూరగాయల మార్కెట్లు అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వర్షాలు వచ్చే వరకు నీరు తగినన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేడి నుండి ఉపశమనం కోసం రెండు మూడు రోజుల్లో కూడళ్ళలో షేడ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపాటు. ఈ నెల 30 వరకు స్వీయ గణన నిర్వహించామని, మే 1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జనన గణన నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. అప్పుడు మీ సమాచారాన్ని అందించి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా కేతారి రాధాకృష్ణ ఎన్నిక

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహా సభలు తిరుపతిలో మూడు రోజుల పాటు జరిగాయి. మహాసభల చివరి రోజు 191 మందికౌన్సిల్ సభ్యులను మహాసభ ఎన్నుకోవడం జరిగింది. కౌన్సిల్ సభ్యులు 23 మంది ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకోవడం జరిగింది. అందులో తిరుపతి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం నాపై నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్ప చెప్పిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏఐటీయూసీ విస్తరణకు కార్మిక వర్గ సమస్యల పరిష్కారం బలమైన ఏఐటీయూసీ నిర్మాణం కోసం పని చేస్తానని ఆయన అన్నారు. అలాగే ఈ జిల్లాలో ఏఐటీయూసీ నుంచి 6 మంది కౌన్సిల్ సభ్యులుగా అనుబంధ సంఘాల నుంచి మరో 9 మంది నాయకులు కౌన్సిల్ సభ్యులుగా తిరుపతి జిల్లా నుంచి మొత్తం 15 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నిక కావడం జరిగిందని, తిరుపతి జిల్లాకి సముచిత స్థానం రాష్ట్ర మహాసభ కల్పించిందని అందుకు రాష్ట్ర మహాసభకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అందు కోసం రాష్ట్ర మహాసభలో చేసిన తీర్మానాల అమలుకు తిరుపతి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో అన్ని అనుబంధ సంఘల్లో అమలుకు కృషి చేస్తామని అందు కోసం బలమైన ఏఐటీయూసీనిర్మాణం కార్యకర్తల రాజకీయ చైతన్యం పెంచడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు ఈ జిల్లాలో చేపడతామని తెలిపారు.

## వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

గ్రంధాలయ అధికారి రెడ్డెమ్మ

చంద్రగిరి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:




గ్రంధాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని గ్రంధాలయ అధికారి రెడ్డెమ్మ కోరారు. స్థానిక పాతపేటలోని గ్రంధాలయంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు ఉచిత వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ గ్రంధాలయ అధికారి బి.బాలసుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను తమ జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలన్నారు. గ్రంధాలయంలో మేధోసంపత్తికి దోహదపడే అనేక పుస్తకాలు వున్నట్లు తెలిపారు. ప్రతి రోజు గ్రంధాలయానికి వచ్చి కొంత సమయం పుస్తక పరిశీలన, పఠనం చేయడం అలవరుచుకోవాలన్నారు. గ్రంధాలయంలో నిర్వహించే పోటీలలో పాల్గొని విజేతలు కావాలని కోరారు. ఆ మేరకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, రాయల్ విక్టరీ టీచర్ నర్మద, తదితరులు పాల్గొన్నారు.

## వెంగమాంబ రచనల ద్వారా మహిళాభ్యుదయం

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



శ్రీవారిపై అచంచలమైన భక్తి, ఆధ్యాత్మిక విశ్వాసాలను తన రచనల ద్వారా ప్రతిబింబిస్తూ మహిళాభ్యుదయానికి దారి చూపిన మహాకవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అని శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. ఆమె 296వ జయంతి ఉత్సవాలు బుధవారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన మురళి "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ – ద్విపద భాగవతం" అనే అంశంపై ప్రసంగించారు. బమ్మెర పోతన శైలిని అనుసరిస్తూనే స్వతంత్ర భావాలతో వెంగమాంబ శ్రీభాగవతాన్ని ద్విపద కావ్యరూపంలో రచించారని తెలిపారు.నగరి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ వరలక్ష్మీ "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ – శ్రీవేంకటాచల మహత్యం" అంశంపై మాట్లాడారు. టిటిడి ప్రచురణల విభాగం ఉపసంపాదకులు డాక్టర్ నరసింహాచార్యులు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ – సాహిత్య సంవీక్షణం" అంశంపై వివరించారు. సాయంత్రం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులచే సంగీత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మేడసాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ

వడమాలపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిక్షయ పోషణ యోజన ద్వారా టీబీ రోగులకు పోషకాహార కిట్లను వడమాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. సందీప్ మాట్లాడుతూ క్షయ వ్యాధి దీర్ఘకాలిక వ్యాధి కావడంతో రోగులు చాలా కాలం మందులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమయంలో శరీరం బలహీనంగా మారే అవకాశం ఉంటుందని, సరైన పోషకాహారం లేకపోతే మందుల ప్రభావం కూడా తగ్గుతుందన్నారు. అందుకని పోషకాహార కిట్ అందజేయబడుతుందన్నారు. ఈ కిట్‌లో శరీరానికి అవసమరైన ఖనిజాలు కలిగిన ఆహార పదార్థాలు ఉంటాయని తెలిపారు. మొత్తం 17 మంది టీబీ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వెన్నెల సాహితి, సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి, మంజుల, ఉమామహేశ్వరి, మురళి పాల్గొన్నారు.

## డిపాజిటర్స్ ఎడ్యూకేషన్‌పై అవగాహన

నింద్ర, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :




డిపాజిటర్స్ ఎడ్యూకేషన్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం వెలుగు కార్యాలయంలో ఏపియం హరిక్రిష్ణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యంపిడిఓ శివప్రసాద్‌వర్మ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో గ్రామీణ మహిళలు ప్రత్యేకంగా అప్రమత్తంగా వుండాలని తెలిపారు.ఎయస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటిపై అవగాహన అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ యస్‌హెచ్‌జి సభ్యులకు ప్రభుత్వం,బ్యాంకులు అందిస్తున్న పలు పథకాలు గురించి వివరించారు.ఎపియం హరిక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారతలో యస్‌హెచ్‌జిల పాత్ర కీలమని,వాటితో పాటు ప్రతి సభ్యురాలు సేవింగ్స్ అలవాటు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో కమ్యూనిటి కోఆర్డినేటర్ సిసిలు గిరి,లక్ష్మయ్య,ఏసుదాసు,సంఘమిత్ర,యస్‌హెచ్‌జి సభ్యులు,ప్రజాప్రగతి ట్రస్టు సభ్యులు దేవేంద్ర, చెంచురామిరెడ్డి,వేణుగోపాల్,ఈశ్వర్య,తదితరులు పాల్గొన్నారు.

## పాదిరేడు ఇంటిస్థలాల అభివృద్ధి పనులకు

టిటిడి ఛైర్మన్ సుముఖత

తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్త:



టిటిడి ఉద్యోగుల కోసం కేటాయించిన ఇంటిస్థలాల విషయంలో పాదిరేడు వద్ద స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సుముఖత వ్యక్తంచేశారు. బుధవారం సాయంత్రం ఛైర్మన్‌ను ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, గంపల వెంకటరమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి గారు వెల్ఫర్ ఆఫీసర్ ఆనంద రాజు, కాటా గుణశేఖర్, నైనారు పద్మనాభం, ప్రసాదరావు, భాస్కర్, వెంకటముని, హనుమంతరెడ్డి, హేమలత, అనురాధ తదితరులు కలిశారు. పాదిరేడు వద్ద ఇంటిస్థలాలను అభివృద్ధిచేయించేందుకు చూస్తామని నాయుడు హామీ ఇచ్చారన్నారు. ప్రధానమైన ఉద్యోగుల పాదిరేడు ఇంటి స్థలాల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, అక్కడ చెట్లు పెరిగిపోయి, అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. వెంటనే రోడ్లు,కాలువలు విధ్యుత్ ,నీటిసరఫరా లాంటి మౌలిక సమస్యలు కల్పించాలని కోరారు. రానున్న మేనెలలో జరిగే బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకొంటామని హామీ ఇచ్చారు. పల్లం వద్ద కేటాయించిన భూములకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఏళ్ళు గడుస్తున్న 350 ఎకరాల భూమి లో 250 ఎకరాల భూమి ఇచ్చారని మరో 100 ఎకరాలు ఇస్తే గాని అక్కడ ప్లాట్లు వేయలేమని తెలియచేయగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తామని తెలియచేసారు. టిటిడి ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ ఫండ్ లో స్విమ్స్ బర్డ్ , ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ నుండి ఫండ్స్ టీటీడీ చెల్లించుటకు అంగీకరించారు. పెండింగ్ లో వున్న సుమారు 600 మెడికల్ బిల్లులు రింబర్స్మెంట్ చెయ్యాలని కోరగా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకొంటామని తెలిపారు.

## మహిళలు తమ వ్యక్తిగత భద్రతపై జాగ్రత్తలు వహించాలి

ఓబులవారిపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త

నేటి సమాజంలో సైబర్ నేరగాళ్ల అరాచకాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్న వేళ మహిళలు తమ వ్యక్తిగత భద్రతపై జాగ్రత్త వహించాలని రైల్వే కోడూరు సిఐ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన ఓబులవారిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ యామిని అధ్యక్షతన నిర్వహించిన మహిళల భద్రతపై అవగాహన సదస్సు లో ఆయన దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని విధాల తమ భద్రతను పెంచుకునే విధంగా టాక్సీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ఎక్కడైనా ట్రైన్లలో అలాగే బస్టాప్ లో ప్రయాణించేటప్పుడు పోలీస్ నెంబర్లు యాప్ డౌన్లోడ్ చేసుకుని ఏవైనా అనుమానిత వ్యక్తులు తప్పుగా ప్రవర్తించిన. లేక బంగారు గొలుసులు లాక్కునే ప్రయత్నాలు చేసిన వెంటనే బ్రతికించి వారి ఫోటోలు లొకేషన్ పోలీస్ నెంబర్లకు షేర్ చేయాలి అటు లేని పక్షంలో పోలీస్ రోల్ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందిస్తే భద్రత కల్పించి నిందితుల ను పట్టుకుని చట్టబద్ధంగా శిక్షి ంచి జైలుకు పంపుతామన్నారు ప్రతి మహిళ మొహమాటం పడకుండా భయపడకుండా నిర్భయముగా మీకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు తెలియజేయాలని లేక మీ భద్రత మీ చేతుల్లోనే అన్న విధంగా జాగ్రత్తలు తీసుకుని పోలీసులు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా బంగారం విషయం లో పెళ్లిళ్లకు ప్రయాణించేటప్పుడు తమ బంగారు ఆభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ మాట్లాడుతూ బంగారం రేటు రోజుకు పెరుగుతుంది కాబట్టి పెళ్లిళ్లకు వెళ్లేటప్పుడు బీరువాలు బేగాలువేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈజీ మనీ కి దొంగలు అలవాటు పడ్డారు కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అంతే కాకుండా మహిళలు భద్రత ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారు అన్నారు వ్యక్తిగత భద్రతపై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలన్నారు ఎవరైనా ఆకతాయి చేష్టలు చేసిన వారి గురించి వెంటనే పోలీసులు సమాచార అనేది మహిళలు వీరనారిలా నలుగురు ప్రతి ఘటించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో వెలుగు ద్వాక్రా మహిళలు ఎంపీడీవో వెలుగు అధికారులు మల్లికార్జున రాజు అధిక సంఖ్యలో ఆశ వర్కర్లుమహిళలు పాల్గొన్నారు

## సామూహిక ఉపనయనాల్లో పాల్గొనండి

రేణిగుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

వాస్తామూహిక ఉపనయనాల్లో పాల్గొనాలని ఏపీ బి ఎస్ ఎస్, తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి ప్రకాష్, జిల్లా బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహాచార్య, రేణిగుంట బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెన్నెల కంటే కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి ఆధ్వర్యంలో రేణిగుంట రాజరాజేశ్వరి జ్ఞానపీఠం నందు మే 8వ తేదీ సామూహిక ఉపనయనాలు నిర్వహిస్తున్నామని తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల నేతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజరాజేశ్వరి జ్ఞానపీఠం కోదండచార్యులు, లక్కీ ఫౌండేషన్ ఛైర్మన్ సత్య వెంకటేశ్వరరావు (సాయిరాం) ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్ వస్తున్నట్లు తెలిపారు. ఉపనయనాలు చేసుకునే వారికి రిజిస్ట్రేషన్ చార్జీలు ఉండవని పూజా సామగ్రి ఉచితంగా సమకూరుస్తారని, భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మే నెల ఎనిమిదో తేదీ వైశాఖమాసం వృషభ లగ్నమందు 7 గంటల నుండి 820 నిమిషాల లోపల ఉపనయన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. బ్రాహ్మణ కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# బాలలను సంరక్షించాల్సిన ఆవశ్యకత సమాజంపై ఉంది

రేణిగుంట , ఏప్రిల్ 29 ప్రభాతవార్త




బాలలను సంరక్షి ంచడం కోసం ప్రభుత్వం ఎన్నో చట్టాలు రూపొందించిందని, చట్టాలను సక్రమంగా అమలుపరుస్తూ బాలలను కాపాడాల్సిన ఆవశ్యకత సంబంధిత ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ముఖ్యంగా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఉందని రాస్ బాలాజీ బాలవికాస్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి ఇందిరా నగర్ లోని రాస్ బాలాజీ బాలవికాస్ కేంద్రంలో పాలల సంరక్షణ కమిటీ సభ్యులతో బుధవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, జిల్లా బాలల రక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ దేవయాని త్రైమాసిక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం నందు పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీ సభ్యులు, తల్లితండ్రులకు రమేష్ రెడ్డి, దేవయాని సంయుక్తంగా బాలల సంరక్షి ంచే చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు అల్లరి చేస్తున్నారని వారిని సెల్ఫోన్లకు బానిసలు చేయవద్దన్నారు. సెల్ఫోన్లకు అలవాటు పడిన పిల్లలు ఆన్లైన్ వేధింపులకు గురికావడమే కాకుండా సైబర్ నేరాలకు ఆకర్షితులయ్యే అవకాశం ఉందన్నారు. ఆన్లైన్ గేముల కంటే ఆటలు ముద్దని వారిని మైదానాల వైపు వెళ్లేలా తర్ఫీదు నివ్వాలన్నారు. ఆన్లైన్లో పిల్లలపై వేధింపులు జరిగితే సైబర్ పోర్టల్ టోల్ ఫ్రీ నెంబర్ 1939 కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మహిళల రక్షణ కోసం స్త్రీ రక్షణ పోర్టల్, శక్తి టీం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112 నంబర్లకు ఉచితంగా కాల్ చేసి సహాయం పొందవచ్చన్నారు. ఆడపిల్లలకు మంచి స్పర్శ,(గుడ్ టచ్) చెడు స్పర్శ(బ్యాడ్ టచ్) లపై అవగాహన కల్పించారు. పిల్లలను వేధిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబర్ వినియోగించుకోవచ్చన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank Together we can | కొత్తకోట శాఖ (13239) సెల్: 9291595803, 9160435660

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా మీరు మా బ్యాంకు వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి పొందిన రుణమును తిరిగి చెల్లించలేదు. పలుమార్లు నోటీసులు పంపిననూ బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. **07.05.2026** వ తేదీ లోపు బకాయిలు,ఇతర ఛార్జీలను చెల్లించి తనఖా వుంచిన సెక్యూరిటీలను తిరిగి పొందగలరు. లేనియెడల బ్యాంకు శాఖ ఆవరణంలో **తేదీ:08.05.2026 సా.4.00గంllలకు లేదా బ్యాంకు నిర్ణయించిన ఏదేని తేదీలలో వేలం వేయుటకు** బ్యాంకు వారికి అధికారం కలదు.

| క్ర. నెం. | ఖాతానెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారు బరువు (గ్రాములలో) | బకాయి మొత్తం ఛార్జీలతో రూ. |
|---|---|---|---|---|
| 1 | 180212251150 | అనురాధ, తండ్రి కన్వెన్స్, 1-524, తుమ్మింద, చిత్తూరు జిల్లా – 517132 | 16.90 | 88217.32 |
| 2 | 180300294034 | జె.వెంకటేశ్ చౌదరి తండ్రి జె.క్రిష్ణమనాయుడు, | 61.30 | 341463.76 |
| 3 | 180300291843 | కొల్లావూరు గ్రామం, కొత్తకోట పోస్ట్, జి.డి. | 69.90 | 386499.65 |
| 4 | 180300296570 | నెల్లూరు మండలం, చిత్తూరు జిల్లా | 34.90 | 157810.28 |

కొత్తకోట, తేది: 29.04.2026 సం॥ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంకు



కెనరా బ్యాంక్ Canara Bank Together we can | తిరుపతి బ్రాంచ్ శాఖ (6163) సెల్: 9629977235, 9885770998

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా మీరు మా బ్యాంకు వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి పొందిన రుణమును తిరిగి చెల్లించలేదు. పలుమార్లు నోటీసులు పంపిననూ బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. **07.05.2026** వ తేదీ లోపు బకాయిలు,ఇతర ఛార్జీలను చెల్లించి తనఖా వుంచిన సెక్యూరిటీలను తిరిగి పొందగలరు. లేనియెడల బ్యాంకు శాఖ ఆవరణంలో **తేదీ:08.05.2026 సా.4.00గంllలకు లేదా బ్యాంకు నిర్ణయించిన ఏదేని తేదీలలో వేలం వేయుటకు** బ్యాంకు వారికి అధికారం కలదు.

| క్ర. నెం. | ఖాతానెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారు బరువు (గ్రాములలో) | బకాయి మొత్తం ఛార్జీలతో రూ. |
|---|---|---|---|---|
| 1 | 180320600090 | ఎస్.భాను, భర్త ఎస్.నదీం బాషా, 19-8-18-1, దాసరిమఠం, తిరుపతి-517501 | 6.90 | 35207.00 |
| 2 | 180329545387 | నరేష్ చింతగుంట, తండ్రి సి.రామమూర్తి, ఇ.నెం.11-149, ముత్యనగర్, తిరుచానూరు, చిత్తూరు జిల్లా – 517503 | 11.00 | 50442.00 |

తిరుపతి, తేది: 29.04.2026 సం॥ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంకు

# గ్రంథాలయంలో... 'కథా వాచనం'



సూళ్లూరుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: విద్యార్థులలో వినికిడి నైపుణ్యం ఊహాశక్తి నైతిక విలువలు పెంపొందించేందుకు గ్రంథాలయశాఖ వేసవిలో విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఎన్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ డిజిటల్ కాలంలో వినే ఓపిక, ఊహించే శక్తి కరువవుతున్న నేపథ్యంలో కథల ద్వారా విద్యార్థులను ఆలోచింపజేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులు ఏదైనా విషయాన్ని నిశితంగా వినడం ద్వారా మాత్రమే సంపూర్ణ జ్ఞానం లభిస్తుంది. కథలను శ్రద్ధగా వినడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత మరియు భాషా గ్రహణ సామర్థ్యం పెంపొందు తాయన్నారు. ఊహాశక్తి ద్వారా కథలను వింటున్నప్పుడు, ఆ సన్నివేశాలను మనోఫలకంపై చిత్రించుకోవడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకత మరియు కల్పనా శక్తి పెరుగుతాయన్నారు. పంచతంత్రం, రామాయణం, మహాభారతం వంటి పురాణేతిహాసాల నుండి నీతి కథలను వాచనం చేయడం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, నిజాయితీ, పెద్దల పట్ల గౌరవం మరియు సేవా భావం వంటి సద్గుణాలు విద్యార్థుల్లో పెంపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒక కథ ముగిసిన తర్వాత, ఆ కథలోని పాత్రల గురించి, ఆ సన్నివేశాల గురించి విద్యార్థులతో చర్చించడం ద్వారా వారిలో మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపడటం జరుగుతుందన్నారు. ఈ కథా వాచన కార్యక్రమం విద్యార్థులలోని అశాంతిని తొలగించి, వారిని మానసికంగా దృఢంగా మలచడానికి దోహదపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠకులు, బి.డి.సి.యల్. వంకా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబుల వీరంగం...బస్సు అద్దాలు ధ్వంసం!




సూళ్లూరుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మందుబాబులు చేసిన వీరాంగంతో తమిళ నాడు చెందిన ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంస మైన సంఘటన మంగళవారం రాత్రి సూళ్లూరుపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే చెన్నై నుంచి వస్తున్న తమిళ నాడు చెందిన బస్సుకుఅడ్డంగా మోటార్ బైక్‌పై గుర్తుతెలియని యువకులు బీర్లు సేవిస్తూ పయనించారు. బస్సు డ్రైవర్ వీరిని వారిస్తూ సడన్ బ్రేక్ వేశారు. అక్కడ నుంచి వివాదం బాగా ముదిరింది. బస్సు డ్రైవర్‌కు మద్యం సేవిస్తున్న యువకులకు మధ్యన వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మందుబాబులు తమ చేతిలో ఉన్న బీరు సీసాలతో బస్సు ముందు భాగంలో ఉన్న అద్దాలపై విసిరారు. ఈఘటనతో బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. తక్షణమే బస్సు డ్రైవర్, కండక్టర్ బస్సును పోలీస్ స్టేషన్ వద్దకు చేర్చారు. తమ బస్సుపై దాడి చేసిన యువకులకు సంబంధించిన మోటర్ బైక్ నెంబర్ గుర్తించి దాన్ని పోలీసులకు అందజేశారు.పోలీసులు నెంబర్ ఆధారంగా ఈ అగంతుల కోసం వెతుకులాట ప్రారంభించారు.ఇలా ఉండగా మద్యం సేవించిన మందుబాబు తోతరచూ పట్టణములో ఏదో ఒకచోట వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. సామాన్య ప్రజలు పొద్దుగూకితే వెలుపలికి వెళ్లాలంటే భయపడుతున్నారు. పోలీసులు ఒక వైపు పెట్రోలింగ్ చేస్తున్నప్పటికీ ఒకవైపు మందుబాబులు మరోవైపు గంజాయిసేవించిన వారుయదేచ్ఛగామోటార్ బైకులపై మితిమీరిన వేగంతో సంచరిస్తూ డోంట్ కేర్ అనే విధంగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులు ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకొని శాంతి భద్రతలను పరిరక్షి ంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం




నాయుడుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: వెంకటగిరి ప్రధాన కార్యాలయంగా సమాజం లోని కుల మత భేదం లేకుండా అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష ్యంగా నవజీవన్ ఆర్గనైజేషన్ పనిచేస్తుంది అని భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రయత్నం చేస్తున్నామన్నారు.ముఖ్యంగా వ్యర్థాలను సేకరించే వారు మరియు సుభ్రం చేసేటటువంటి వేస్ట్ పిక్కర్స్ మరియు సఫాయి కర్మ చారీలను పారిశ్రామికవేత్తలును చేసి వారి జీవన విధానంలో మార్పు తీసుకురావడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని నవజీవన్ ఫౌండర్ మరియు చైర్మన్ కాలవపల్లి సహదేవయ్య తెలిపారు. ఇందులో భాగంగానే, నాయుడుపేట పట్టణ పరిధిలో నిరాశ్రయులుగా ఉంటూ.. రోడ్లపై చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలు మరియు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం అంబేద్కర్ భవన్‌లో ప్రత్యేక అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ శ్రీమతి కె. విక్టోరియా మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, నేటికీ కొన్ని వర్గాల ప్రజలు దుర్భర జీవితాన్ని గడపడం చాలా బాధాకరమన్నారు. ఇటువంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ సఫాయి కర్మచారీ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా... చెత్త ఎరుకునేవారికి, పారిశుద్ధ్య కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అందిస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఇ. కుప్పయ్య అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా సచివాలయం సిబ్బంది మరియు నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, కోఆర్డినేటర్ గౌరి, ఇతర నవజీవన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకతతో పట్టాదారు పాస్‌పుస్తకాలు : జిల్లా కలెక్టర్






తొట్టంబేడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతులకు శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే విధంగా పట్టాదారు పాస్‌పుస్తకాలను రూపకల్పన చేసారని పారదర్శకతో చేపట్టిన కార్యక్రమాలు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. తప్పుల్లేని ఖచ్చితమై హద్దులతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందించటమే లక్ష్యంగా రీ సర్వే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో భూ రికార్డులను సమగ్రంగా సరిదిద్దుతూ రైతులకు ఖచ్చితమైన హద్దులతో పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించటమే లక్ష్యమని కలెక్టర్ రైతులకు వివరించారు. రీసర్వే కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాముఖ్యతతో అమలు చేస్తున్నట్లు కలెక్టర్‌తెలిపారు. తొట్టంబేడు మండలంలోని చొడవరం గ్రామంలో కీలకమైన 'గ్రౌండ్ ట్రూతింగ్'కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ సర్వేయర్లతో భూమి వద్దకు వెళ్లి రైతుల సమక్షంలోనే హద్దులు కొలిచి చూసారు.ఈ ప్రక్రియకు ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి నిర్ణీత తేదీని భూమి వద్దకు రావాలని సమాచారం అందజేస్తారని ఈ రీ సర్వే కార్యక్రమం ద్వారా పాత పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఉన్న లోపాలను పరిదిద్దటం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పూర్వపు రికార్డుల అధారంగా భూమి వివరాలను సరిచేయటం వారసత్వ కేసులను పరిష్కరించి ప్రస్తుత హక్కుదారుల పేర్లను నమోదు చేస్తామన్నారు.జిల్లాలో ఉన్న 980 రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటికే 270 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసినట్లు వివరించారు.

**రైతులతో మమేకం:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని తొట్టంబేడు మండలం చోడవరం గ్రామం లో భూ రీ సర్వే కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని గ్రామంలోని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, ఈ భూ రీ సర్వే కార్యక్రమం లో సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. రైతులు తమ గ్రామాలలో ఉండి రెవెన్యూ శాఖ అధికారులు వచ్చినప్పుడు వారికి సరైన వివరాల అందజేస్తే రైతుల భూ సమస్యలు పరిష్కరించే విధంగా తమ రెవెన్యూశాఖ అధికారులు కార్యాచరణ చేపడతారని సందర్భంగా తెలియజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలోని 980 రెవెన్యూ గ్రామాలలో ఇప్పటికే 270 రెవెన్యూ గ్రామాలలో భూ రీ సర్వే నిర్వహింపబడిందని మిగతా గ్రామాలలో భూ రీ సర్వే నిర్వహిం పబడుతుందని రైతులు గ్రామాలలోనే ఉండి రెవెన్యూ శాఖ అధికారులు సర్వే కార్యక్రమానికి వచ్చినప్పుడు వారి వివరాలను తెలియజేస్తే రైతులకు ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా ఈ సర్వే కార్యక్రమం రైతులకు ఉపయోగపడుతుందని దీనిని ప్రజలు, రైతులు, గ్రామస్తులు, సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఒక సర్వే నంబర్లో దున్నుకుంటూ వేరే సర్వే నంబర్లు పాసు పుస్తకం ఇచ్చుంటే రైతు ఎంజాయ్మెంట్‌ని పరిగణ లోకి తీసుకొని పరిష్కరిస్తామ న్నారు. రెవెన్యూ శాఖ అధికారులు కూడా గ్రామాలలో పర్యటించి భూ రీ సర్వే కార్యక్రమానికి పోయినప్పుడు రైతులకు సమాచారాన్ని తెలియజేసి భూ రీ సర్వే చేయాలన్నారు.సిబ్బంది రెవెన్యూ కార్యాలయంలోనే కూర్చొని సమయం వృధా చేయవద్దని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా సర్వేయర్ అరుణ్ కుమార్, తహసిల్దార్ భారతి, తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజనాయుడు, డిప్యూటీ తహసిల్దార్ జీవన్ కుమార్, మండల సర్వే హరి, షేక్ ఆరిఫ్, పోలి. జగదీష్, చందన, వీఆర్వో వెంకటేశ్వర్లు,చోడవరం తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రారెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, ఎర్రయ్య, తాతాయ్య,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: చిత్తూరు నగరంలో మే 3వ తేదీ జరిగే నీట్-2026 ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని డిఆర్ఓ సమావేశభవనంలో బుధవారం డిఆర్ఓ కె.మోహన్‌కుమార్ నీట్-2026 పరీక్ష నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశానికి ఎన్‌టిఎ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహిస్తున్న ఎన్ఇఇటి(నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలు చిత్తూరు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరుగనున్నాయన్నారు. ఈ పరీక్షలకు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో 456 మంది, సావిత్రమ్మ డిగ్రీ కళాశాలలో 220 మంది, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 384 మంది హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్షలు మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాళ్ళను ఆదేశించారు. ఎలాంటి చిన్న పొరబాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాన్నారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా జనరేటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వెలుపల విద్యార్థుల తల్లిదండ్రులు వేచి వుండటానికి షామియానా, తాగునీరు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు వీల్‌ఛైర్లు అందుబాటులో వుంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులెవ్వరికి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్ళడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోలీసు, ట్రాన్స్‌కో, విద్యాశాఖ, పోస్టల్, వైద్యశాఖ, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, నోడల్ ఆఫీసర్ జీవన్‌జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంటలపై వరుసగా ఏనుగుల దాడులు

**పంటలు కాపాడుకునేందుకు రాత్రుల్లో పొలాల వద్ద రైతులు !!**



రామకుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మండలంలోని 89 పెద్దూరు, జీడిమాకు లపల్లి, వీర్నమల, రామాపురం తండా పరిసర ప్రాంతాల్లో ఏనుగులు సంచరి స్తూ వరుసగా పంటలపై దాడులు చేస్తున్నాయి. మంగళవారం రాత్రి 89 పెద్దూరు గ్రామ సమీపంలో ముని కృష్ణప్ప, బాలకృష్ణ, చంద్రశేఖర్, వెంకటేష్, తిమ్మప్ప, బాలప్ప, రాజప్ప, కుమార్, అమర నారాయణ తదితరులకు చెందిన వరి, టమోటా, రాగి, మామిడి,పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేయడమే కాక వ్యవసాయ పరికరాలు కూడా చిందరవందర చేశాయి. స్థానిక రైతులు పంటలు కాపాడుకునేందుకు పంట పొలాల వద్ద రైతులు చలిమంటలు వేసుకొని ఉన్నారు. ముఖ్యంగా అటవీ గ్రామాల వైపు గతంలో టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన కందకాలు, సోలార్ కంచెలను మరమ్మతులతో పంటలపై ఏనుగుల దాడులు అరికట్టవచ్చని రైతులు పేర్కొన్నారు. ఏనుగుల గుంపు ఏ గ్రామం వైపు వస్తుందోనని రైతులకు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రామాపురం తండా అడవిలోని మంగలోని బావి ప్రాంతంలో ఏనుగులు తిష్ట వేసి ఉన్నాయని అటవీ అధికారులు తెలిపారు. రామాపురం తండా పరిసర గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏనుగుల జాడను అటవీ సిబ్బంది తెలపాలన్నారు.

## పలమనేరు వద్ద అడవికి నిప్పు

పలమనేరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: పలమనేరు శివార్లలోని ఆంజనేయస్వామి గుడి ఎదురుగా అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఓ వైపు ఎండలు మండిపోతుండడంతో చెట్లు పొదలు గడ్డి ఎండిపోతోంది. ఈ పరిస్థితిలో నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. పక్కనే జాతీయ రహదారి కావడంతో దారిన వెళ్ళే వారు పలమనేరు అటవీశాఖ కార్యాలయానికి, అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలు ఆర్పారు. ఐతే అప్పటికే అటవీ ప్రాంతం కొంతమేరకు దగ్ధమైంది. అడివికి నిప్పు మానవాళికి ముప్పు అంటూ అటవీశాఖ నినాదం ఇస్తున్నా మాటలకే పరిమితమౌతోంది. పశువుల కాపరులు, గొర్రెలు, మేకలు కాచే వారు దారిన వెళ్ళే ఆకతాయిలు ఎవరూ చూడడం లేదని అడవికి నిప్పు పెడుతున్నారు. ఎండి పోయిన గడ్డి చెట్లు పొదలు కాలిపోతే వర్షాలు పడినపుడు మళ్ళీ చిగురించి పశువులకు మేత దొరుకుంది. అడవికి నిప్పు పెట్టడానికి ఇది కూడా ఒక కారణమౌతోంది. అగ్గిపుల్ల గీచి వెలిగించి విసిరవేస్తే ఎండుగడ్డి అంటుకోవడం క్షణాల్లో దావానలంలా వ్యాపించి మంటలు చెలరేగడం జరుగుతోంది.



## జెఈఓ శరత్ కుమారుడి వివాహంలో ప్రముఖులు



తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:టిటిడి జెఈఓ డాక్టర్ ఎ.శరత్ కుమారుడి వివాహమహోత్సవం బుధవారం రాత్రి తిరుమలలో జరిగింది. తిరుమలలోని శృంగేరి శంకర మఠంలో జరిగిన అరుణ్ వివాహ మహోత్సవానికి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు,టిటిడి ఈఓ ముద్దాడ రవిచంనరద,అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## స్వచ్ఛతిరుపతి ప్రధాన లక్ష్యం!

**వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టండి**

**-కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యద్దండి-ఇంచార్జి కమిషనర్ శారదాదేవి**



తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్త: స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను వంద శాతం నిర్వహణ చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. నగరంలో కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని ఆలా వేయడం వలన ఎక్కడి మురుగునీరు అక్కడ ఆగిపోయి అపరిశుభ్రంగా తయారవుతోందని తెలిపారు. కావున మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం నగరంలో పలు ప్రాంతాల్లో అధికారులతో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అలాగే తూకివాకం వద్ద గల ఇంటిగ్రెటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి ఆయా ప్లాంట్ల నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. అన్ని ప్లాంట్ల ద్వారా వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మురుగునీరు కలుస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, ఇంజినీరింగ్ అధికారులు వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇంచార్జి కమీషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు మధు, రమణ, రెవిన్యూ అధికారి రవి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సూళ్లూరుపేటలో 490 నేత్రదానం



సూళ్లూరుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: సూళ్లూరుపేట లోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు బుధవారం 49వ నేత్రదానం అందింది.. షార్ బస్టాండ్ సమీపంలో నివసిస్తున్న కొప్పల సుబ్బమ్మ (77)మృతి చెందడంతోఆమె నేత్రాల నుండి కుటుంబ సభ్యుల అంగీకారంతో కార్యాలు సేకరించి చెన్నై శంకర నేత్రాలయకు పంపారు.ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై పోలీసుల అవగాహన డ్రైవ్



సూళ్లూరుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని మంబట్టు సెజ్, కొండూరు ప్రాంతాల్లో మహిళా ఉద్యోగుల భద్రతను లక్ష ్యంగా చేసుకొని పోలీసు శాఖ బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్య ంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మొత్తం సుమారు 520 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. మంబట్టు సెజ్‌లోని భారతీ కంపెనీలో సుమారు 400 మంది, కొండూరులోని వికెసి ఫుట్వేర్ కంపెనీలో సుమారు 120 మంది మహిళలు ఈ కార్యక్రమాల్లో భాగమయ్యారు. ఈ సందర్భంగా మహిళల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై పోలీసు అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా 'శక్తి' యాప్ వినియోగం, లైంగిక వేధింపులు, గృహ హింస నివారణ, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు, ఓటిపి మోసాలు వంటి సైబర్ నేరాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీహరికోట ఎస్ఐ భాను ప్రసన్న, తడ ఎస్ఐ కొండప్ప నాయుడు పాల్గొని మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండటంతో పాటు నేరాల నివారణలో భాగస్వామ్యంగా ఉండాల్సిన అవసరాన్ని సిఐ మురళీకృష్ణ వివరించారు.

## పెట్రోల్ కొరత లేదు అపోహలను నమ్మొద్దు



సూళ్లూరుపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త: పెట్రోల్,డీజిల్ కొరత ఏమాత్రం లేదని రెండు రోజులు మాత్రం అపోహల వల్ల ఇంధన కొరతఏర్పడినట్లు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు.బుధవారం సాయం త్రం ఆమె పట్టణంలోని తాజ్ పెట్రోల్ బంకు వద్దకు చేరుకొని అక్కడ వినియోగ దారులకు పెట్రోల్ కొరతలేదని కేవలం కొందరి గ్లోబల్ ప్రచారం వల్లనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలిపారు. అనంతరం ఆమె స్వయంగా కొన్ని ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ పట్టారు.ఒకటి రెండు రోజుల్లో అవసరాలకు సరిపడా పెట్రోల్,డీజల్ అందుబాటులోకి వస్తుందని ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది తెలిపారు.అధికారుల కృషితో ప్రస్తుతం సూళ్లూరుపేటలో ఇంధన కొరత లేకుండా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,కొక్కు శంకరయ్య,దంతాల రవి,తాసిల్దార్ శైలు కుమారి,ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కోటూరు సురేష్ బాబు ఉద్యోగ విరమణ



నాయుడుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటూరు సురేష్ బాబు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయుడుపేట వైఎస్ఆర్సిపి నాయకు లు ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆయనను ఘనంగా పూలమాల శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి, ఓజిలి మండల వైయస్సార్సీపి అధ్యక్షులు హరి రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఆయన పదవి విరమణ చేస్తున్న సందర్భంగా నుండి ఉద్యోగులు. ఆత్మీయులు. స్నేహితులు. బంధుమిత్రులు. శ్రేయోభిలాషులు. కోటి ఉద్యోగులు భారీ సంఖ్యలో కార్యక్రమానికి చేరుకొని ఆయనను ఆయన సతీమణి భారతీని ఎంతో ఘనంగా సత్కరించారు.

## హనుమంత మాహనంపై చెన్నకేశవుడు



శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మండలంలోని ఊరందూరు గ్రామంలో వెలసియున్న శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి హనుమంత వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా చెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా ముస్తాబు చేసి హనుమంత వాహనంపై ప్రతిషించి, వేదపండితులు వేదాల్ని పఠిస్తుండగా ఆలయ అర్చకులు జనార్ధన్‌శర్మ సారధ్యంలో ఉత్సవం మాడావీధుల్లో ఊరేగింది. ఈ కార్యక్రమంలో చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ పర్యవేక్షించారు.





## ప్రత్యేక అలంకరణలో కాశీవిశ్వేశ్వర స్వామి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుభంద ఆలయమైన శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. వివిధ రకాల అభిషేకాల అనంతరం అనేక రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

## అలరించిన చిన్నారుల నృత్యాలు

**-తిరుపతిలో ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు**



తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్త: తిరుపతి నగరంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని రాయలసీమ రంగస్థలి కళాకారులు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ భరతనాట్యం కళాకారిణి కడియాల వాణి చంద్రను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో నృత్యానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా మన జానపద, శాస్త్రీయ సంగీతం మరియు నృత్యాలకు ప్రపంచవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు లభిస్తున్నదని ఆయన కొనియాడారు. భారతీయ నృత్య కళ మానసిక ఆందోళనలను తగ్గించి, శారీరకమానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచే శక్తి కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి కార్యదర్శి కే ఎన్ రాజా, రంగస్థలి ప్రతినిధులు డాక్టర్ విద్వాన్ కస్పాపద్మనాభం, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పురోహితుడు సురేష్ స్వామి, మిట్టపల్లిబ్రహ్మానంద రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, కన్నప్ప గారి కేశవులు కడియాల భారతి ఇతర కళాకారులు పాల్గొన్నారు.

## ఆయురారోగ్య ఐశ్వర్య సౌభాగ్య సిద్ధిరస్తు

**శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారికి లక్ష కుంకుమార్చన**



చంద్రగిరి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: ఆయురారోగ్య ఐశ్వర్య సౌభాగ్య సిద్ధిరస్తు అంటూ అర్చకుల ఆశీస్సుల నడుమ చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారికి వేదపండితులు బుధవారం లక్ష కుంకుమార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్థానిక అమ్మవారి ఆలయంలో మూడు రోజుల కుంకుమార్చన మహోత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా మూడవ రోజున ఆలయ పూజారి సూరి స్వామి అమ్మవారికి వేకువ జామున అభిషేకం, విశేష అలంకరణ, నైవేద్య సమర్పణ గావించి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. అనంతరం మండపంలో ఉదయం 8 గంటల నుండి ఆలయ పూజారులు శివశంకర్‌ప్రసాద్, చరణ్ అమ్మవారి ఉత్సవమూర్తిని విశేష అలంకరణలతో తీర్చిదిద్దారు. పండితులు సీతారామశాస్త్రి అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి పూజతో ప్రారంభించి, భక్తులతో లక్ష కుంకుమార్చన చేయించారు.సాయంత్రం ఆలయ మండపంలో విశేష అలంకృతులైన అమ్మవారు ఊంజల్‌పై సేదదీరారు. ఈ సేవలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ మమత, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఉన్నం

తొట్టం బేడు ఏప్రిల్ 29 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజక వర్గం తొట్టం బేడు మండలం పొయ్య పంచాయితీ పరిధిలో ఉన్న గురుకుల పాలెం గ్రామానికి చెందిన రాట కొండ విజయ్ కుమార్ నాయుడు తల్లిరాట కొండ సుభత్న మ్మ బుధ వారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు శుభ రత్నమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సంతాపం తెలియజేశారు. వారితో పాటు వైసిపి నాయకులు కిలారి గోపి నాయుడు, కన్నలి వసంతరావు,పొయ్యిపంచాయితీవైయస్సార్సీపిసోషల్మీడియాకన్వీనర్కన్నలి లీలాప్రసాద్ నివాళులర్పించారు.

## చెంబేడు కాలువపై అక్రమ రోడ్డు నిర్మాణం

తొట్టంబేడు ఏప్రిల్ 29 ప్రభాతవార్త



రైతుల పాలిట వరప్రదాయినిగా ఉన్న ఇరిగేషన్ కాలవలను అక్రమంగా పూడ్చివేసి మట్టిరేడ్లా మార్చేస్తున్న దృశ్యాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. చెంబేడు కాలవపై ఇటుక బట్టి వ్యాపారస్తులు ఎక్కడపడితే అక్కడ కాలవకు అడ్డంగా ఇటుకల వ్యర్థాలతో రోడ్లు నిర్మించుకుంటున్నారు. దీని ఫలితంగా నీటి సరఫరాకు విఘాతం కలుగుతుంది. కాలువల పూడిక వల్ల దిగుసున్న ఆయకట్టు పొలాలకు నీరు అందే పరిస్థితి లేదు. ప్రతి ఏడాది ఈ కాలవ ద్వారానే మా పొలాలకు నీళ్ల వస్తాయి ఇలా రోడ్లు వేస్తే మా పరిస్థితి ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు. క ఇందులో భాగంగా తొట్టంబేడు మండలంలోని జ్ఞానమ్మ కండ్రిగ వద్ద ఉన్న చెంబేటి కాలువ లాక్కులు కి అతి సమీపంలో చిన్న సైజు సిమెంట్ పైపులను అమర్చి ఇటుక వ్యర్థాలను తోలి రోడ్డును నిర్మించుకొని పచ్చని పంట పొలాలలో రైతులకు పెద్ద మొత్తంలో డబ్బును ఎరగా చూపించి సారవంతమైన మట్టిని అక్రమంగా తరలించకపోతున్నారు.రెవెన్యూ శాఖ అధికారులు కార్యాలయాలకే పరిమిత అవుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకొని ఈ కాలువపై అక్రమంగా రోడ్డు నిర్మించిన వారిపై అదేవిధంగా రెవెన్యూ అధికారులు పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## విరుపాక్షి పురంలో కలెక్టర్ రీ సర్వేలు

తొట్టెంబేడు ఏప్రిల్ 29 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలో రి సర్వే పై ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ జెసి, ఆర్డీవో డిస్టిక్ సర్వే ఆఫీసర్ రెవెన్యూ సిబ్బంది అందరూ చోడవరం గ్రామంలో కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకు మీ యొక్క భూమి హద్దులను రీ సర్వే ద్వారా రికార్డులను సరిచేసుకొని క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా ఎక్కడైనా అన్నదమ్ముల భాగ పరిష్కరణల తేడా ఉన్న ఆ రికార్డులను కూడాఈ మీకు మీ యొక్క భూమి హద్దులను రీ సర్వే ద్వారా రికార్డులను సరిచేసుకొని క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఎక్కడైనా అన్నదమ్ముల భాగ పరిష్కరణల తేడా ఉన్న ఆ రికార్డులను కూడాసరి చేసుకోవాల్సిందిగా మనవి చేసుకున్నారు. అంతేకాకుండా విరూపాక్షపురం గ్రామంలో రైతులు వెంకటయ్య తదితరులు పొలాల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో దాదాపు మూడు గంటలపై వెచ్చించి పొలమును స్వయంగా సర్వే చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో జెసి గోవిందయ్య, ఆర్డీవో భాను ప్రకాష్ పార్టీ అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు మరియు చంద్రారెడ్డి, రెవెన్యూ అధికారులు సురేంద్ర ,తాతయ్య ,మునిరాజా పాల్గొన్నారు.

## అంగన్వాడి సహాయకుల నియామకాలకు ఇంటర్వ్యూలు

శ్రీకాళహస్తి ఏప్రిల్ 29 ప్రభాతవార్త




శ్రీకాళహస్తి డివిజన్ లోని మండలాల్లో గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లు శ్రీకాళహస్తి, రేణి గుంట వేంకటగిరి, వెంకటగిరి పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల నందు సహాయకులకు శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు ఆర్డీవో భాను ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో రేణిగుంట ప్రాజెక్ట్ నుంచి 31మంది శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ నుంచి 41మంది, వెంకటగిరి నుంచి 55మంది పిచ్చాటూరు నుంచి 56 మంది మహిళలు ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిని అంగన్వాడీ సిబ్బందిని సెలెక్ట్ చేసే కమిటీ ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్డీవో, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత , మాట్లాడుతూ సెలెక్ట్ అయిన మహిళల వివరాలను త్వరలోనే వారికి తెలుపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయ్, డిప్యూటీ డాక్టర్ మృదులవాణి, సీడీపీఓ లు శాంతి దుర్గ, శంషాద్ బేగం, సౌభాగ్య, కృష్ణవేణి లు హాజరయ్యారు

## అణగారిన వర్గాలకు అండగా దేశం

శ్రీకాళహస్తి ఏప్రిల్ 29 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే అజెండాగా పనిచేసే తెలుగుదేశం పార్టీ అణగారిన వర్గాలకు అండగా నిలబడుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. బుధవారం కేంద్ర కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ మరియు రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని రాష్ట్ర కార్యదర్శులు జి.దశరథాచారి మరియు యం.సుబ్బయ్య దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాతనే బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, సామాజికంగా మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు వచ్చాయని,స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆలోచనలకు అనుగుణంగా నేడు సియం విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు అటు పార్టీలో గాని, ఇటు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో గాని బిసి, యస్సీ, యస్టీ మైనారిటీ వర్గాల లోని సమర్థులైన వారికి నియామక అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా ప్రమాణస్వీకారం చేయబోతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు డా.జి.దశరథాచారి,యం.సుబ్బయ్యకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు,రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,కాపునాడు నాయకుడు తొగురు హరి తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురం ఏఎంసీ చైర్మన్‌గా జాన్సన్

నాగలాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జాన్సన్, వైస్‌చైర్మన్‌గా సత్యవేడు పట్టణానికి చెందిన పి.మురళి(చిన్న) నియమితులయ్యారు. ఏఎంసీ డైరెక్టర్లుగా నాగలాపురం పట్టణానికి చెందిన ఏ.లత, ఎం.సునీత నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాన్సన్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పార్టీ ఈ పదవిని కట్టబెట్టినందుకు సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీకి విశ్వాసంతో ఉండి పార్టీలో అందరిని కలుపుకుని పార్టీని అన్ని విధాలుగా బలపరుస్తానని తెలిపారు.

## చిరువ్యాపారులపై ఎందుకింత కక్ష?

మాజీ ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మున్సిపాలిటి నిరుపేదలు, చిరువ్యాపారుల బతుకులతో చెలగాటమాడుతున్నారని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన తన పార్టీ సహచరులతో కలసి పలు మూత వేసిన షాపులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా చిరువ్యాపారాలు నిర్వహించుకుంటూ కాలం గడుపుతున్న షాపులను మున్సిపల్ అధికారులు అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో మూత వేయటం తగదని హెచ్చరించారు. పేదల షాపులను లాక్కుంటే వారు వీధిన పడతారని ఆవేదన వ్యక్తం చేసారు. కరోనా కష్టకాలంలో కూడా ఈ వ్యాపారులు మున్సిపాలిటికి బాడుగలు చెల్లించారన్నారు. ముందస్తు నోటీసులు లేకుండా పేదల షాపులనుమూత వేయటం బీగాలు తగిలించటం తగదన్నారు.అధికారులు ఎందుకింత వివక్షతో వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు.వైయస్ఆర్ విగ్రహం వద్ద మున్సిపల్ కాంప్లెక్సులను ఆయన సహచరులతో పరిశీలించారు. నిరుపేదలు ఎన్నో ఏళ్ళుగా ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతుండగా ఉన్న పళంగా మున్సిపల్ అధికారులు ఖాళీ చేయమంటే ఆ పేదలు ఎ క్కడకు వెళ్ళి బతుకుతారని ప్రశ్నించారు. ఇక్కడ గతంలో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి రెన్యూవల్ చేయాలని మాజీ ఎంఎల్ఏ డిమాండ్‌చేసారు. తమ పాలనలో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా వ్యాపారులను ఆదుకున్నామని కానీ నేడు అధికార పార్టీ వత్తిడులతో అధికారులు ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు. ఈ షాపుల వారు ఎవ్వరు కూడా వైకాపా మద్దతు దారులు కాదని స్పష్టం చేసారు.2024 ఎన్నికల్లో పేదవారిని కోటీశ్వరులు చేస్తామన్న అధికార పార్టీ నేడు పేదవారి నోటికాడ కూడు తీసివేయటం దారుణమని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ షాపులకు సంబంధించి శాసనసభ్యునికి తెలుసో తెలియదో కానీ అదికారులు ఎంఎల్ఏ పేరు చెప్పి తాళాలు తగిలించటం దారుణమని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు విమర్శించారు. పేదల మీద రాజకీయం ఏమిటని ప్రశ్నించారు. .మాజీ ఎంఎల్ఏ తో పాటు పగడాల రాజు, చిందేపల్లి మధుసూధనరెడ్డి, పఠాన్ ఫరీద్‌ఖాన్, సురేష్, కంఠా ఉదయ్‌కుమార్, పల్లం గోపి,శ్రీను, ఆరీష్,చింతా రాజేంద్ర, జివికే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కమిషనర్ వివరణ:

ఈ షాపుల వివాదానికి సంబంధించి మాజీ శాసనసభ్యుని ఆరోపణలపై కమిషనర్ భవాని ప్రసాద్‌ను వివరణ కోరగా తాము నిబంధనలకు వ్యతిరేకంగా ఏ పని చేయటం లేదని దుకాణం దారులకు పలుమార్లు రెన్యూవల్ చేసుకోటానికి నోటీసులు జారి చేసామన్నారు. కానీ వారు స్పందించలేదని వారి లీజు కాలం పూర్తి కావటంతో తప్పని సరి పరిస్థితుల్లో వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఇందులో రాజకీయం లేదన్నారు.

## జాతీయ వర్కింగ్ అధ్యక్షునికి సన్మానం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడుగా నియమితులైన నారాలోకేష్‌ను బుదవారం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి పార్టీ కోసం యువత భవిష్యత్తు కోసం నారాలోకేష్ చేస్తున్న కృషిని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. యువతను ఏకతాటిపైకి తీసుకురావటానికి చేస్తున్న కృషి ఎంత పొగిడినా తక్కువే అన్నారు. యువత సమర్థవంత నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయ శిఖరాలు అధిరోహిస్తుందని రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కాగా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయటానికి నూతనంగా నియమించిన 252 మంది కార్యవర్గ సభ్యులకు సుధీర్‌రెడ్డి స్వాగతం పలుకుతూ అభినందించారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీని పది కాలాల పాటు మనగలిగేందుకు అందరం కృషి చేద్దామని సుధీర్‌రెడ్డి అన్నారు.

## ఐదేళ్ళ తరువాత బండారుపల్లి జాతర

గ్రంథాలయాల చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి

ఏర్పేడు ఏప్రిల్ 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల బండారుపల్లి గ్రామంలో గంగ జాతర సందర్భంగా మంగళవారం రాత్రి నుండి ఉదయం వరకు గంగమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు. బండారుపల్లి గ్రామంలో ఐదేళ్ళ తరువాత నిర్వహించిన గంగమ్మ జాతర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు వివాదాలు లేకుండా ప్రశాంతంగా సాగింది. గ్రామానికి చెందిన యువకులు కలసి కట్టుగా జాతరను నిర్వహించారు.గ్రంథాలయాల చైర్మన్, తెలుగుదేశం నాయకుడు యువకుడు ఉత్సాహవంతుడు రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ జాతరలు,అంబళ్ళు, పొంగళ్ళు మన సంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. అమ్మవారి సప్పరం ముస్తాబుకు తమిళ నాడు నుంచి రప్పించామన్నారు. ఊరేగింపుసందర్భంగా గ్రామత విద్యుత్ దీపాలతో అలంకరించి పంబజోళ్ళు, సంప్రదాయ నుత్యాలమధ్య పెద్ద ఎత్తు బాణాసంచా కాల్చి సంబరాల నిర్వహించారు గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద మహిళలు హారతులిచ్చి మొక్కు చెల్లించుకున్నారు ఈ ఏడాది జాతరన రెడ్డివారి గురువారెడ్డి పర్యవేక్షించారు. జాతరకు ఆయన తన బంధువులను మిత్రులను రాజకీయ నాయకులను సుమారు 500 మందిని విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నాయుడు గొల్ల అదేవిధంగా జాతర కమిటీ సభ్యులు ఆర్ శివ శంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యంయాదవ్,బత్తి రెడ్డి బలరామ నాయుడు,శంకర్ రెడ్డి, వెంకటేష్,రవిచంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాలాక్షి నగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 29 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం విశాలాక్షి నగర్‌లో బుధవారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిం చారు. గ్రామాల్లో 24గంటలు విద్యుత్ సరఫరాకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి విద్యుత్ అధికారులకు ఆదేశించారు.ఈ నేపధ్యం లో బుదవారం నారాయణ పురం పంచాయ తీలోని విశాలాక్షి నగర్‌లో కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడు తూ తాము సమస్యను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డికి వివరించిన వెంటనే ఆయన స్పందించి సమస్య పరిష్కరించి మాకు వెలుగులు ప్రసాదించారన్నారు.ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ అధికారులతో పాటు తెలుగుదేశం నాయకుడు చంద్ర పాల్గొన్నారు.

## పాఠశాలలో ఐఎఫ్‌పి ప్యానల్ చోరీ

పోలీసులకు పిర్యాదు

తొట్టంబేడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం గుండేలి గుంట గ్రామంలో ఐఎఫ్ పి ప్యానెల్ బుధవారం చోరీకి గురైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య పత్రికల వారికి తెలిపారు. చోరీకి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుండేలిగుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి చోరీకి గురి అయింది. ఈ టెలివిజన్ ద్వారా పిల్లలకు బోధన సౌకర్యవంతంగా అందించుటకు వీలుండేది. గతంలో ఎన్నడు లేని విధంగా ఇలాంటి చోరీ జరగడం ఆశ్చర్యకరంగా మారింది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత పాఠశాలల్లో కాపలాదారుగా ఓ వ్యక్తిని నియమిస్తారు. ఆ వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం అనారోగ్యం కారణంగా సెలవు పెట్టారు. అదే రోజు రాత్రి ఈ ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం చే ఆమోదించబడిన ఈ ఐ ఎఫ్ పి ప్యానల్ గుండేలి గుంటలో రెండు మంజూరు చేయబడ్డాయి. అయితే ఒక ప్యానల్ ని తొమ్మిదవ తరగతిలో మరొక పానల్ ని ఏడవ తరగతిలో నిర్వహించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన ను ఉపాధ్యాయులు అందిస్తున్నారు. అయితే ఏడవ తరగతి లోనే అమర్చి ఉన్న ఈ ప్యానల్ ను గుర్తుతెలియని దుండగులు అపహరించుకొని పోయారు.అదేవిధంగా గడిచిన కొన్ని రోజుల ముందు కుర్చీలు దొంగతనం జరిగాయని వారు తెలిపారు. దీని విలువ సుమారు 1.5 లక్షల వరకు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య తెలిపారు. దీనిపై పోలీసులకు సమాచారం అందించామని ఆయన తెలిపారు. తొట్టంబేడు ఎస్సై బి.బాలకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జలధార... జల హారతి“ ద్వారా వర్షపు నీరు వృధాకాదు

దొడ్ల మిట్ట గ్రామంలో 2.27 కోట్ల నిధులు మంజూరు

రేణిగుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



.రేణిగుంట మండలం దొడ్లమిట్ట గ్రామంలో సుమారు 2.27 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల ధారజల హారతి పథకం కింద జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ 30 పనులను గుర్తించి 15 పనులకు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేశారు. 16 నీటి సంరక్షణ కుంటలు, 13 చేపల కుంటలు, మెలికలు తిరిగిన కందక నిర్మాణ పనులు మంజూరయ్యాయి. ఈ పనుల వల్ల శేషాచలం కొండలపై పడే ప్రతి వర్షపు బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే అవకాశం ఉంది. ఉపాధి హామీ పథకాన్ని జలధార జల హారతికి అనుసంధానం చేసి స్థానికంగా ఉన్న ఉపాధి హామీ కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవనోపాధి కల్పిస్తున్నాయి.30!!30 వెడల్పు రెండు మీటర్ల లోతు గల నీటి సంరక్షణ కుంటల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. కుంటలలో నీరు భూగర్భంలోకి ఇంకి మండలంలోని కరకంబాడి పంచాయతీ దొడ్ల మిట్ట, గొల్లపల్లి, బీసీ కాలనీ గ్రామాలలో వ్యవసాయ బావులు, బోరు బావుల్లో నీరు పుష్కలంగా పెరిగి భూగర్భ జలాలు మెరుగుపడే అవకాశం మెండుగా ఉంది. తద్వారా రైతులు వరి, మామిడి, వేరుశనగ అలాంటి పంటలు పండించుకోవచ్చు. పశువులకు దాహార్తి తీరుతుంది. ఈ పథకాల ద్వారా పేదవారికి జీవనోపాధి కల్పిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆ ప్రాంత ప్రజలు, రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## సత్యవేడులో జాతర చాటింపు సందడి

సత్యవేడు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



సత్యవేడు సదవాలమ్మ గంగజాతర మొదటి చాటింపు వేడుకలు బుధవారం సందడిగా మొదలైంది. వేపాకు తోరణాలు, అంబళ్ళతో మొక్కులు, పొంగళ్ళతో నైవేద్యం పెట్టి కొబ్బరి కాయలు కొట్టి జాతరకు ఎటువంటి అవాంతరాలు లేకుండా సవ్యంగా సాగిపోవాలని పట్టణ ప్రాంత మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం ఉదయం గంగమిట్ట వద్ద ప్రత్యేకంగా కలశాన్ని ఏర్పాటు చేసి వేప తోరణాలు కట్టి మహిళలు తీసుకొచ్చిన అంబళ్ళను అక్కడే ఉంచిన పాత్రలో పోసి మొక్కులు చెల్లించారు. అనంతరం సదవాలమ్మ ఆలయ వద్ద పొంగళ్ల పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలు చల్లగా ఉండాలని, సత్యవేడు కరువు కాటకాలకు దూరంగా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. చాటిపంపు సందర్భంగా పురవీధుల్లో తప్పెట్లతో మోత మోదిచంఆరు. గత సంప్రదాయాలకు అనుగుణంగా ఈ మొదటి చాటింపు కార్యక్రమం సందడిగా నిర్వహించారు.

## శ్రీహరిపురం ఎస్టీ కాలనీకి 80 లక్షలతో తారురోడ్డు నిర్మాణం

విజయపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



మండలంలోని శ్రీహరిపురం ఎస్టీ కాలనీకి 80 లక్షల ఉపాదిహామీ నిధులతో తారు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. శ్రీహరిపురం ఎస్టీ కాలనీకి ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు అవస్థలు పడుతూ ఉండేవారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చొరవతో ఎస్టీ కాలనీ వాసులు కోరిక మేరకు తారు రోడ్డు నిర్మాణానికి ఉపాధిహామీ నిధులను మంజూరు చేయించారు. ఆ నిధులతో తారు రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. బుధవారం పంచాయతీరాజ్ ఇంజనీర్లతో పాటు టీడీపీ నాయకులు రమేష్‌రాజు, బాబుయాదవ్, దశరథరాజు, బాలసుబ్రహ్మణ్యంరాజు, రమణయ్య యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

## మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జాన్సన్

వైస్ చైర్మన్‌గా మురళి(చిన్న)

నాగలాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



నాగలాపురం మండలంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ చైర్మన్‌గా ఎస్.దామోధరన్(జాన్సన్) ప్రమాణ స్వీకారం చేశారు. వైస్‌చైర్మన్‌గా సత్యవేడు మండలానికి చెందిన పి.మురళి(చిన్న) ప్రమాణ స్వీకారం చేయగా డైరెక్టర్‌గా లత బాధ్యతలు స్వీకరించారు. ఈ కొత్త కమిటీలో మొత్తం 6 మంది మహిళలకు అవకాశం కల్పించడం విశేషంగా నిలిచింది. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ కమిటీ రూపకల్పన చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏఎంసీ కార్యదర్శి గంగయ్య, మార్కెటింగ్ మెంబర్లచే పదవీ బాధ్యతలకు రికార్డులు సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో తెలంగాణ ఐజి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐజి బి.సుమతి కుటుంబసభ్యులతో వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. బుధవారం ఆమె రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి,ఎపిఆర్ఓ రవిలు ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్రను నిర్మాణ క్రమాన్ని చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ వివరిస్తూ వారికి దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలతో పాటు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను అందించారు.

## 12వ అదనపు జిల్లా జడ్జికి వీడ్కోలు సన్మానం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త



కడపకు బదిలి అయిన 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్‌ను బుధవారం బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించారు. వీడ్కోలు సభను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్‌మాట్లాడుతూ సమాజంలో న్యాయవ్యవస్థ కీలకమైనదన్నారు.నిరుపేద నుంచి ఉన్నత స్థాయి వరకు గౌరవించే శాఖన్యాయ శాఖ అన్నారు. బాధితులకు అండగా న్యాయం నిలవాలన్నారు.తాను శ్రీకాళహస్తి బాధ్యతలు నిర్వహించి ఎన్నో కీలక కేసులను పరిష్కరించామన్నారు. లోకఅదాలత్‌లో సమస్యలను పరిష్కరించటంలో ప్రతి ఒక్కరు సహకరించారని ధన్యవాదాలు తెలిపారు.కోర్టులో కేసులతోపాటు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ప్రోటోకాల్‌లో ఎందరికో దర్శనంతో పాటు తాను కూడా ముక్కంటీశుని దర్శించుకున్నానని ఇది మహద్భాగ్యం అన్నారు. ఈ సందర్భంగా బార్‌అసోసియేషన్ శ్రీనివాస్‌నాయక్‌ను ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిప్రసాద్ కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల విధులకు ఇబ్బంది కల్గిస్తే సహించం!

## కమిషనర్ భవాని ప్రసాద్



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణకు ఆటంకం కల్గించినా, సిబ్బందిని దూషించినా సహించేది లేదని మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ స్పష్టం చేసారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు అవగాహన లేకుండా, ప్రజల్ని తప్పుదారి పట్టించే విధంగా వ్యవహారిస్తూన్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేసారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బిపిఎస్, ఎల్ఆర్ఎస్ కార్యక్రమాలను చేపట్టామన్నారు. అనధికారిక లేఅవుట్లను గుర్తించి రెగ్యూలర్ చేయించుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. ఈ మేరకు తాము సర్వేలుజరిపి ప్రకటిస్తున్నామని ఈ నేపథ్యంలో తమకు సుమారు 500 పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో సుమారు 60 రెగ్యూలర్ చేసామన్నారు.

### వారివి అన్ని అక్రమాలే!తప్పుడు సమాచారాలే!!

శ్రీకాళహస్తిలోని ఓ వ్యక్తి తప్పుడు విధానాలను పాటిస్తూ ,ప్రజలకు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారంలో తప్పుదారి పట్టిస్తూ పబ్బంగడుపుకోవాలని చూస్తున్నారని కమిషనర్ భవాని ప్రసాద్ వివరించారు. సుమారు మూడు నెలల క్రితం సన్నిధివీధిలోని ఓ అక్రమ కట్టడాన్ని ఆలయ ఇఓ ఫిర్యాదు మేరకు సర్వేజరిపి తొలగించామన్నారు. ఈ నిర్మాణం గొడ్డేరులో చొచ్చుకొని వచ్చిందని అంతేకాక దేవస్థానం ఉపయోగించిన నీరు గొడ్డేరులోకి ప్రవహించే కాలువ ఆక్రమణకు గురైందనే ఇఓ ఫిర్యాదుతోనే తాము అక్కడ పరిశీలించి తొలగించామన్నారు. అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను తొలగించటంతో తమను తమ సిబ్బందిని దుర్భాషలాడుతూ 'ఆత్మహత్య' చేసుకుంటామని బెదిరించారన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా హంగామా సృష్టించగా కలెక్టర్ కార్యాలయం తిరుచానూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ భవాని ప్రసాద్ వివరించారు. తాము ఎక్కడా ఎవ్వరిని ముందు నోటీసులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవటం లేదని స్పష్టం చేసారు. ఆర్‌డి శ్రీధర్ అనే వ్యక్తి పట్టణంలోని నెహ్రూవీధి చిరునామాతో ఎఎం పుత్తూరు సమీపంలో ఓ షెడ్డు అలాగే పాములిన్ రీఫిలింగ్, ప్యాకింగ్ యూనిట్‌ను ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్వహిస్తుండగా పరిశీలించి యూనిట్‌ను సీజ్ చేసామన్నారు. కానీ తాము ఏ ఇంటిని సీజ్ చేయలేదని స్పష్టం చేసారు. అక్కడ అయిల్‌యూనిట్ నిర్వహణకు సంబందించి ఎలాంటి అనుమతుల్లేదు. కనీసం ట్రేడ్ లైసెన్సు లేదు. కానీ తాము నోటీసు ఇవ్వగా నెహ్రూవీధిలోని మూతపడ్డ ఓ వ్యాపారి లైసెన్సును మాకు చూపించారని కమిషనర్ వివరించారు. తాము వేధిస్తున్నట్లు, కోర్టులో కేసులు విత్‌డ్రా చేసుకోమని వత్తిడి తెస్తున్నట్లు తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని కమిషనర్ మీడియాకు వివరించారు. తాము విధి నిర్వహణకు వెళ్ళినపుడు తమ మహిళా సిబ్బందిని అసభ్యపదజాలంతో దూషించారని కమిషనర్ వివరించారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలతో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కల్గించుటకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ భవాని ప్రసాద్ స్పష్టం చేసారు.

# తిరుపతి డివిజన్

## ఆరోగ్య సేవలో నర్సులదే కీలక పాత్ర

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి విద్య, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

తిరుపతిలోని ఓ హోటల్ వేదికగా ఒ వీ ఆర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, ఓవిఆర్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ మరియు వి బి ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆరంభ్ 2కె 26' ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో సభ్యుడు, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, వైద్య రంగంలో డాక్టర్లు సూచించిన చికిత్సను రోగులకు సమర్థవంతంగా అందించడంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నర్సులు ఆరోగ్య సేవల వ్యవస్థలో కీలక స్థంభమని, వారికి సమాజంలో ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు. గతంలో కేరళ నర్సులకు మాత్రమే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండేదని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు కూడా వారితో పోటీ పడుతూ ప్రపంచవ్యాప్తంగా అపారమైన ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని తెలిపారు. నర్సింగ్ రంగంలో 95 శాతం నుంచి 98 శాతం వరకు మహిళలే ఉండటం శుభపరిణామమని, వారు క్రమశిక్షణ, సేవాభావంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఇటీవల దక్షి ణ కొరియా పర్యటనలో 30 దేశాల ప్రతినిధుల సమక్షంలో భారత్ తరఫున పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, వరద నిర్వహణపై ప్రసంగించానని తెలిపారు. అదే స్ఫూర్తితో విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వెల్పుల విజయ భాస్కర్ మాట్లాడుతూ, నర్సింగ్ విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల యాజమాన్యం డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో వెల్పుల త్రిపుర దేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి విద్య, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనవాణిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సోమవారం నుంచి గురువారం వరకు పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే జనవాణిలో పార్టీ ప్రజా ప్రతినిధులు విధిగా పాల్గొని సమస్యలను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అలాగే గురువారం కూడా వినతులు స్వీకరించనున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన ఇచ్చే భరోసా జనవాణి కార్యక్రమం అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జనవాణి కార్యక్రమాన్ని 2022లో పవన్ కళ్యాణ్ ప్రారంభించారని ఆయన చెప్పారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు జనవాణి వేదికవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీ నాయుడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా క్లైయిమ్‌ల పరిష్కారం

### - జిల్లాలో 15,79,996 మంది ఓటర్లు

### - కలెక్టర్ సుమిత్‌కుమార్



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు క్లైయిమ్‌ల పరిష్కారం వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. అలాగే జిల్లాలో ఈ రోజు నాటికి 15,79,996 మంది ఓటర్లు వున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ మేరకు ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మృతి చెందిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించవచ్చునన్నారు. జిల్లాలో 1,776 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బిఎల్‌ఓలకు ఈ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలను దశల వారీగా నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బిఎల్‌ఎల ద్వారా ఈ ప్రక్రియను పరిశీలించవచ్చునన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మృతి చెందిన వారి వివరాలను బిఎల్‌ఓలకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలన్నారు. సంబంధిత బిఎల్‌ఓలు 80 శాతం మ్యాపింగ్ చేయడం జరిగిందని, ఈ రోజు నాటికి జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలో కలిపి 15,79,996 మంది ఓటర్లు వున్నారన్నారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసి నూతనంగా ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ జిల్లాలో సంతృప్తికరంగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాలో 7 రోజుల కంటే ఎక్కువ కాలం పెండింగ్‌లో వున్న ఫార్మ్స్ తక్కువగా వున్నాయని, రోజు వచ్చే కొత్త దరఖాస్తులను అదే రోజున ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఇఆర్‌ఓ) లాగిన్‌కు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాలో అనవసర తొలగింపులు జరుగకుండా చూడటం, మొత్తం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంకిటీల సురేంద్రకుమార్ (తెలుగుదేశం), అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), ఉదయ్‌కుమార్‌రెడ్డి(వైకాపా), పరదేశి (కాంగ్రెస్), ఎలక్షన్ సెల్ సూపరిటెండెంట్ రాజేంద్ర, ఎన్నికల విభాగ సిబ్బంది మనోజ్‌కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

### ఇవిఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

కలెక్టర్ సుమిత్‌కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లోని ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఇవిఎంలు భద్రపరచిన గోడౌన్ వద్ద పటిష్టమైన బందోబస్తు వుండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు గోడౌన్‌లో భద్రపరచిన ఇవిఎం యంత్రాలు, బ్యాలెట్ యూనిట్లు(బియు), కంట్రోల్ యూనిట్(సియు), వివిప్యాట్(వివిపిఎటి) యంత్రాలు, భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.లోకనాథం(బిఎస్‌పి), వెంకిటీల సురేంద్రకుమార్(తెలుగుదేశం), అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), ఉదయ్‌కుమార్‌రెడ్డి(వైఎస్ఆర్‌సిపి), పరదేశి(కాంగ్రెస్), ఎలక్షన్ సెల్ సూపరిటెండెంట్ రాజేంద్ర, ఎన్నికల విభాగం సిబ్బంది మనోజ్‌కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

### మఠం భూముల లబ్ధిదారులకు

## విద్యుత్ మీటర్ల పంపిణీ



తిరుపతి రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పంచాయతీ పన్నులు చెల్లిస్తున్న వారికి ప్రాధాన్యతగా మీటర్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 150 మందికి పైగా లబ్ధిదారులకు మీటర్లు అందించినట్లు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని, మిగిలిన వారికి కూడా త్వరలోనే విద్యుత్ మీటర్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న విద్యుత్ సదుపాయం అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో సమ్మర్ క్యాంప్ కోర్సులు

తిరుపతి విద్య, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక సమ్మర్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వై ద్వారకనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కంప్యూటర్ బేసిక్స్, ఓర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ వంటి కంప్యూటర్ అప్లికేషన్స్, డీసీఏ, పీజీడీసీఏ హార్డ్ వేర్ ట్రైనింగ్, రోబోటిక్స్, ఐఓటీ, డిజిటల్ స్కిల్స్, బేసిక్ కోడింగ్, ప్రాక్టికల్ ప్రాజెక్ట్ తయారీ వంటి వాటితో పాటు సీ, సీప్లస్‌ప్లస్, పైథాన్, జావా, హెచ్ఎమ్ఎల్, సీఎస్ఎస్, జావా స్క్రిప్ట్ వంటి ప్రొగ్రామింగ్ లాంగ్వేజస్ పై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఎస్ ఎస్ సి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు, గృహిణులతో పాటు కంప్యూటర్ నేర్చుకోవాలన్న ఆసక్తిగల ప్రజలు ఈ కోర్సులలో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వంచే జారీ చేయబడిన ధృవపత్రాలను అందజేయబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశాల ప్రక్రియతో పాటు మరిన్ని వివరాలకు కపిలతీర్థం రోడ్డులోని టీటీడీ ఏడీ బిల్డింగ్ ఎదురుగా గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా వివరాలు తెలుసుకోవచ్చని లేదా 9985129995, 7989951463 నంబర్ల నందు సంప్రదించాలని కోరారు.

### సీజనల్ వ్యాధులు సోకకుండా

## హోమియో మందులు పంపిణీ

, నాయుడుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



నాయుడుపేట పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు. లక్ష్మీ శ్రీ సౌభాగ్య వతి సురభి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో హోమియో మందులను ప్రయాణికులకు పంపిణీ చేశారు. వేసవికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు అమ్మవారు మరియు చికెన్ ఫాక్స్ లాంటి వ్యాధులు సోకుండా ఈ హోమియో మందులను ఉచితంగా అందజేశారు. ఈ వివాహ మహోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి శ్రీ ప్రయాణికులు ఆర్టీసీ కంట్రోలర్ పాల్గొన్నారు.

## కుప్పం పోలీసుల అదుపులో వైఎస్ జగన్ మాజీ సిపిఆర్వో శ్రీహరి

### - బెంగళూరు నుంచి తరలింపు.. విచారణ !!



కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ సిపిఆర్వో, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు మరోసారి అదుపులో తీసుకున్నారు. బెంగళూరులో శ్రీహరి ఉన్నారనే సమాచారం తెలుసుకున్న పోలీసులు బుధవారం ఉదయం అతన్ని బెంగళూరునుంచి కుప్పం పిఎస్‌కు తీసుకువచ్చారు. సిఎం చంద్రబాబునాయుడుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని కుప్పంకు చెందిన కార్పొరేషన్ డైరెక్టర్ వినోద్‌కుమార్ మూర్తి ఫిర్యాదు మేరకు కుప్పం పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ఇదివరకే పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు అరెస్ట్ చేసి కుప్పం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి శ్రీహరికి ఈనెల16న బెయిల్ మంజూరు చేశారు. తదనంతరం ఇదే కేసు విషయంగా కుప్పం పోలీసులు హైకోర్టులో అప్పీల్ చేయగా హైకోర్టు కుప్పం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పూడి శ్రీహరి సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా హైకోర్టు ఉత్తరువులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు మరోమారు అదుపులో తీసుకుని విచారణ చేపట్టారు.

# అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీతో తిరుపతి పోలీసింగ్‌కు కొత్త దిశ

### ఎస్పీ సుబ్బరాయుడుచే డ్రోన్ కెమెరాల ప్రారంభం... రాత్రి-పగలు తేడా లేకుండా నిరంతర పర్యవేక్షణ



తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను పోలీస్ విభాగానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో అసాంఘిక కార్యకలాపాలను ముందుగానే గుర్తించి అరికట్టడంలో డ్రోన్ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ డ్రోన్ కెమెరాలు ఏఐ సాంకేతికతతో పనిచేస్తూ, పెద్ద సంఖ్యలో ఉన్న జనసమూహాన్ని క్షుణ్ణంగా లెక్కించడం, స్పష్టమైన ఫోటోలు, వీడియోలు తీయడం వంటి అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. థర్మల్ కెమెరా మరియు నైట్ విజన్ సదుపాయాలతో రాత్రి-పగలు తేడా లేకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ కొనసాగించగలవని తెలిపారు. అదేవిధంగా, ఈ డ్రోన్‌లలో ఏర్పాటు చేసిన స్పీకర్ ద్వారా వాయిస్ రికార్డింగ్ మెసేజ్‌లు, హెచ్చరికలను ప్రత్యక్షంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుందని, అత్యవసర పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నిర్వహణలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ డ్రోన్‌లో ఉన్న స్పాట్‌లైట్ సదుపాయం వల్ల చిమ్మచీకట్లో కూడా లైట్‌వేస్తూ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించడం సులభమవుతుందని తెలిపారు. 48 మెగాపిక్సెల్ కెమెరా, మల్టీడైరెక్షనల్ కెమెరా వ్యవస్థ, 112X జూమ్ సామర్థ్యం వంటి ఫీచర్లతో దూర ప్రాంతాల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందుకోవచ్చు అన్నారు. థర్మల్ టెక్నాలజీ కారణంగా తక్కువ వెలుతురు ఉన్న ప్రాంతాల్లో కూడా మనుషులను సులభంగా గుర్తించడం సాధ్యమవుతుందని, హ్యూమన్ సెర్చ్, ఫైర్ స్పాటింగ్, నైట్ ఆపరేషన్లలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. నైట్ విజన్ ఫీచర్స్ కారణంగా తక్కువ వెలుతురు పరిస్థితుల్లో కూడా అధిక నాణ్యత గల వీడియోలు, ఫోటోలు తీయవచ్చు అన్నారు. ఇందులో ఉన్న స్టెబిలైజేషన్ టెక్నాలజీ వల్ల వీడియోలు షేక్ లేకుండా స్పష్టంగా కనిపించడంతో, అసాంఘిక కార్యకలాపాలను సులభంగా గుర్తించి చర్యలు తీసుకోవడం మరింత సమర్థవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి సబ్ డివిజన్‌కు డ్రోన్ కెమెరాలను ఇప్పటికే అందజేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ డ్రోన్ వ్యవస్థ సైబర్ విభాగం ఆధీనంలో పనిచేస్తూ, ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతమైన విజిబుల్ పోలీసింగ్ సేవలను అందించడంలో దోహదపడుతుందని తెలిపారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తల పరిశ్రమలకు త్వరితంగా అనుమతులు

### కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి అందిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి త్వరితంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డిఐఇపిసి) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఏక గవాక్ష విధానం కింద గడచిన త్రైమాసిక కాలంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు వంటి అంశాలపై పరిశ్రమలు, ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, గ్రౌండ్ వాటర్, సాంఘీక సంక్షేమం, అగ్నిమాపక, ఎపిఐఐసి తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాల మంజూరు జిల్లా స్థాయి ప్రీస్క్రూటిని కమిటీ ఆన్‌లైన్ ద్వారా అందిన క్లైములను పరిశీలించి 22 క్లైములు మంజూరు చేయడం జరిగిందని, మరో 2 క్లైములను తిరస్కరించడం జరిగిందన్నారు. అలాగే గంగవరం మండలంలో గండ్రాజుపల్లి పారిశ్రామిక పార్కులో ఐఎల్ఎ ఏర్పాటు, గండ్రాజుపల్లి ఐపిలో లైటింగ్ సమస్యలు, జిడినెల్లూరు పారిశ్రామిక వాడలో పలు విద్యుత్ సమస్యలు వున్నాయని వీటిని ఎస్ఇ ఎస్పీడిసిఎల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పనులను త్వరితంగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే మహిళలు, యువత, చిన్న వ్యాపారస్తులు, వ్యాపార మార్గంలో తొలిసారి ప్రయత్నించే వారికి ఎక్కువ అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం సూరిబాబు, జెడ్ఎం సుబ్బారావు, ఎల్‌డిఎం హారీష్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి గుణశేఖర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, గ్రౌండ్ వాటర్ డిడి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.